సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
సోమవారం 07 అక్టోబర్ 2024 : పేజీలు 8


# కన్నుల పండుగలా నవరాత్రి ఉత్సవాలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణంలో వెలసిన శ్రీకన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు కన్నులపండుగగా కొనసాగుతున్నాయి. ఆదివారం శ్రీలలితా దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పెద్దఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకకోవడానికి ఆలయానికి చేరుకొని,వేడుకల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి కృపాకటాక్షానికి పాత్రులవుతున్నారు. ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. నవరాత్రి వేడుకల్లో భాగంగా రోజు ప్రత్యేక పూజలు నిర్వహించచడంతోపాటు, సాయంత్రం విశేష అలంకారంతో ప్రాకారోత్సవం జరుగుతాయి.కావున భక్తాదులు అమ్మవారిని దర్శించు కొని తీర్థ ప్రసాదములు స్వీకరించి వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కృపకు పాత్రులు అవ్వాలని ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు ఓం ప్రకాష్ కోరారు. భక్తిశ్రద్ధల మధ్య జరుగుతున్న నవరాత్రి ఉత్సవాలతో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తోంది

# శ్రీ లలితాదేవి అలంకారంలో అమ్మవారు



బద్వేలు, మేజర్న్యూస్ : శరన్నతో రాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలో ని చెన్నంపల్లి సమీపంలోని జగన్మాత శ్రీ ఈశ్వరి దేవి ఆశ్రమంలో ఆదివారం శ్రీ లలితాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . గోవింద దీన్నేసుబ్బరాయుడు స్వామిల ఆధ్వర్యంలో శ్రీ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించిన అనంతరం మహిళలచే అమ్మవారికి కుంకుమార్చన పూజాది కార్యక్రమాలు పురోహితులు వేదమంత్రాలతో నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక హెూమాలు నిర్వహించిన అనంతరం . ఉభయ కర్తలకు ప్రధాన అర్చకు లు సుబ్బరాయుడు స్వామి ఆధ్వర్యంలో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ను ఉద్దేశించి స్వామివారు మాట్లాడుతూ దేవి నవరాత్రి ఉత్సవాలు అమ్మవారికి ఎంతో ప్రీతికరమైనవని ప్రతి ఒక్కరు అమ్మవారి దర్శించుకొని పూజ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు . ఆశ్రమం నందు ప్రతి దినం అమ్మవారికి ప్రీతి 5లో



**చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో లలితా దేవి అలంకరనలో అమ్మవారు. చిన్నమండెం మండలం తొగటపల్లిలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం ఉభయ దాతలు రామమూర్తి స్వామి వారి కుటుంబ సభ్యులు మధుసూదన్‌రావు (యూఎస్ఏ), కిరణ్మయి, అశ్విక, ఐరా వారి సహకారంతో అన్నదానం నిర్వహించారు.**

# వరమా... శాపమా...!






**ఏపీ ఎండిసి ఈ పేరు చెప్తే చాలు ఇక్కడ ఖనిజానికి ఎంత గిరాకీ ఉందో, ఉద్యోగాలకు అంతే గిరాకీ ఉంది. వేల కోట్ల రూపాయల ఆదాయ ఘని గా మారిన ఏపీ ఎండీసీపై పెత్తనం చేసేందుకు ఏ పార్టీ అధికా రంలో ఉంటే ఆ పార్టీ నాయకులు ఉత్సాహం చూపు తుంటారు. తమకు అనుకూలమైన అధికారులను ఇక్కడ నియమించుకొని చాప కింద నీరులా అడ్డదారిలో కోట్ల రూపాయలను కొల్లగొడుతున్నారు. గత ప్రభుత్వ హయాం లో జరిగిన అవినీతిపై ఇప్పటికే ఏపీఎండీసీ ఎండి కటకటాల పాలై విచారణ ఎదుర్కొంటున్నారు. ఇటు వంటి నల్ల బంగారు గని రైల్వే కోడూరు నియో జవర్గంలో ఉండడం ఇక్కడ ప్రజలకు వరమా శాపమా అంటే నాయకులకు వరం ప్రజలకు శాపమనే చెప్పాలి.**

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని అనే సామెతకు అచ్చు కొట్టినట్లు సరిపోయేది రైల్వే కోడూరు నియోజకవర్గం మంగం పేటలో ఉన్న ఏపీ ఎండిసి. ఎందుకంటే ఎంతో విలువైన ఖనిజం ఇక్కడ ఉండడంతో ఇక్కడి ప్రజలకు ఉద్యోగ అవకాశాలు, ఆర్థిక పురోగతి లభిస్తుందని అనుకుంటారు కానీ అంత మంచి ఉద్దేశం ఈ సంస్థ అధికారులకు గాని, నాయకులకు గాని లేదని గత నియా మకాలు తెలియజేస్తున్నాయి. ఏపీ ఎండిసిని కొంతమంది కంపెనీ యజమానులు తమ గుప్పిట పెట్టుకొని కోట్లాది రూపాయలను కొల్ల గొడుతున్నారు. ఇక్కడ నుండి ఖనిజం రవాణా చేయాలన్న వారి అను మతి లేనిదే చీమైనా ముందుకు కదలదు. నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి ప్రమాణాలు పాటించకుండా అడ్డగోలుగా ఖనిజంపై అధికారుల సహకారంతో భారీగా దోచుకునేవారికి ఏపీ ఎండిసీ వరంగా మారితే, ఇక్కడ మైనింగ్ వలన ఇబ్బందులు పడుతూ, ఆర్థికంగాను, ఆరోగ్యపరంగాను, స్థానికంగా, ఉద్యోగ విషయంలోనూ ఇక్కడి ప్రజలు మాత్రం పూర్తిగా నష్టపోతున్నారు. ఏపీ ఎండిసిలో పనిచేసే ఉద్యోగుల జాబితా చూస్తే స్థానికులకు పంగనామాలు, ఇతర ప్రాంతాల వ్యక్తులకు రాజబాట అన్నట్టుగా నియామకాలు జరిగాయి. ఏ పార్టీ అధికారంగా ఉంటే ఆ పార్టీ నాయకులు ఈ సంస్థను గుప్పెట్లో పెట్టుకొని ఖనిజం మాటున కోటీశ్వరులు అవుతున్నారు. ఇప్పటికే మంగంపేటలో అనేక కంపెనీలు పాతుకుపోయి తమ సామ్రాజ్యాన్ని ఇతర రాష్ట్రాలలో విస్తరించుకున్నాయి. ఇక్కడి సంస్థను నమ్ముకుని అనేకమంది మిల్లర్లు కూడా రోడ్డున పడ్డ సంఘటనలు ఉన్నాయి. మరి గ్రేడ్‌లో ఉన్న మాయ ఉన్నవారిని ఏ గ్రేడ్ కు చేరుస్తుంటే, స్థానికులు మాత్రం సీ గ్రేడ్ కు పడిపోతున్నారు. ఈ గ్రేడ్ వల్లనే 7లో

**ఎవరికి మేలు ఎవరికి కీడు**
**ఆదాయం ఫుల్లు, ఈ ప్రాంత అభివృద్ధికి చేసిందేమిటి**
**నాయకుల గుప్పెట్లో మంగంపేట ఏపీ ఎండిసి**
**దోచుకునే వారికి నో రూల్స్**
**రూల్స్ పాటించేవారికి ఇబ్బందులు**

# మానవత్వం చాటుకున్న యువత

## అభాగ్యుడికి ఆపన్న హస్తం

రాజంపేట, మేజర్ న్యూస్‌బీ రాజంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి 2000 సంవత్సరం బ్యాచ్ కు చెందిన యువత నిస్సహాయుడికి సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. “ఆపన్న హస్తం కోసం అభాగ్యుల ఎదురుచూపు” అనే శీర్షికన వెలువడిన కథనానికి స్పందించి వ్యాధితో నాలుగు నెలలుగా మంచానికే పరిమిత్తమైన సిద్ధం పెంచలయ్యను బి ఎస్ థియేటర్ సమీపంలోని వారి ఇంటివద్దకు వెళ్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2000 సంవత్సరం బ్యాచ్ యువకులు పరామర్శించి ఆదివారం నిత్యావసర సరుకులతో పాటు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మిత్రబృందం సహకారంతో ఈ సహాయం చేయగలిగామని తెలిపారు. కుటుంబ యజమాని మంచాన పడి నా అనేవారు లేక పూట గడవడానికి కూడా కష్టంగా ఉన్న సిద్ధం పెంచలయ్య కుటుంబాన్ని దాతలు ముందుకొచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెంచలయ్య భార్య నాగమణి మాట్లాడుతూ తమ ఇంటి యజమాని మంచాన పడటంతో ఒక్కసారిగా కుటుంబం రోడ్డున



పడిందని, తమకు సంతానం కూడా లేకపోవడంతో చూసే దిక్కు లేక అలమటిస్తున్నామని అన్నారు. దాతలు ఎవరైనా తమను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు శివయ్య, చంద్రశేఖర్ రెడ్డి, సునీల్, టైలర్ శివ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యకు ఉపశమనం



పులివెందుల రూరల్. మేజర్ న్యూస్: శ్రీ కె.పిచ్చి రెడ్డి ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ కడప తరపున అధ్యక్షుడు సాజిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఆదివారం పులివెందుల మండలం ఉలివేమెల్ల గ్రామంలో తాగునీటి బోరుబావి మరమ్మతులు చేసి కొత్తది ఏర్పాటు చేశారు. ఈ తాగునీటి బోరుబావి ద్వారా గ్రామంలోని ప్రజలకు తాగునీటి సమస్య నుంచి ఉపశమనం లభించింది. బోర్‌వెల్‌ను పునరుద్ధరించడంతో స్థానిక ప్రజలకు సురక్షితమైన, స్వచ్ఛమైన తాగునీరు అందుతోంది. ఈ కార్యక్రమంలో పాల్గొని సహకరించిన ప్రతి ఒక్కరికి, గ్రామ ప్రజలకు, గ్రామ మహిళలకు మా సంఘం తరపున మా కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా శ్రీవారి పూజలు



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గం సింహాద్రి పురం కొలువై ఉన శ్రీ వారి ఆలయం లో ఆదివారం దసరా వేడుకలు 4 వ రోజు చేరుకున్నాయి . ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన తోమాల సేవ పూజా కార్యక్రమాలను నిర్వహిస్తూ అనంతరం స్వామివారు నరసింహా అవతారంలో పల్లికి లో వీధుల్లో భక్తులను కనువిందు చేశారు. స్వామివారి పూజా కార్యక్రమాలకు పట్టువస్త్రాలు ను జి.రాజశేఖర్ రెడ్డి హరిని దంపతులుబి. రాజగోపాల్ రెడ్డి, జయకుమా రీ వి. చంద్ర కిశోర్ రెడ్డి రాధ దంపతులు వారికి పట్టు వస్త్రాలను అందజేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నీ తామై అంత్యక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



జమ్మలమడుగు రూరల్, మేజర్ న్యూస్ : చదిపిరాళ్ళదిన్నె గ్రామంలో నివాసం వుంటున్న కాచన వెంకట రమణమ్మ (39) అనే మహిళ అనారోగ్యంతో మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు రాకపోవడంతో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఛైర్మన్ మోరె లక్ష్మణ్ రావు సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఈరోజు మధ్యాహ్నం 11:30 లకు హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహిం చారు. ...ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్ రావు ,సుబహన్(ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్), మునేంద్ర(ఫౌండేషన్ టౌన్ వైస్ ప్రెసిడెంట్) ,నరేంద్ర(ఫౌండేషన్ టౌన్ సెక్రెటరీ )కుమార్ ,భాస్కర్ (కానిస్టేబుల్) మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. మా శ్రీ అమ్మ శరణాలయంలోని వృద్దులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ సంప్రదించవలసినదిగా కోరుచున్నాము.

# దీక్ష హెూమం గాయత్రి హెూమం



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలో నడిబొడ్డున కొలువైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం దీక్ష హెూమం గాయత్రి హెూమం మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలను వేద పండితులచే ఉభయదారులైనటువంటి పట్టాభి రామయ్య ధర్మపత్ని జ్యోతి, మిట్ట వెంకటసుబ్బయ్య ధర్మపత్ని ఉమామహేశ్వరి ,గంగాధర ధర్మపత్నిరాజేశ్వరి దేవి ఇతర ఉభయదారులచే శాస్త్రుత్తంగా సాంప్రదాయంగా హెూమ పూజ కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహించారు. పై కార్యక్రమాలు ఆలయ చైర్మన్ కొత్త రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రుల వేడుకల్లో భాగంగా ఉదయాస్తమాన అమ్మవారికి ప్రత్యేక పూజలు అనంతరం హెూమ పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా ప్రతిరోజు ఒక్కొక్క అలంకారంలో అమ్మవారు దర్శనం ఇవ్వగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందడం జరుగుతుందని, ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు పాటించడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఉభయదారులు తదితరులు పాల్గొన్నారు.

# తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్**



వేంపల్లె, మేజర్‌న్యూస్: ప్రయాణికుల సౌకర్యార్థం తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ కోరారు. ఆదివారం స్థానిక బస్టాండ్ ఆవరణ ప్రాంతాన్ని సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ ఐదు మండలాలకు కేంద్రమైన వేంపల్లెలో గత ప్రభుత్వం నూతన బస్టాండ్ కోసం రూ. 3కోట్లు కేటాయించి, నిర్మాణ పనులు ప్రారంభించిందన్నారు. అయితే ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో బస్టాండు నిర్మాణం కాలేదని, దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. సంబంధిత బిల్లులు మంజూరు కాకపోవడంతో పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. ప్రతి రోజు ప్రయాణికులతో బస్టాండ్ కళకళలాడుతుండేదని, ప్రస్తుతం కనీస సౌకర్యాలు లేనందున ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. శెలవుల నైపథ్యంలో ట్రిపుల్ ఐటీ విద్యార్థులు వారి ప్రాంతాలకు వెళ్లేందుకు బస్టాండ్ కు వచ్చినప్పుడు.. మరుగుదొడ్లు లేని కారణంగా అసౌకర్యానికి గురవుతున్నట్లు తెలిపారు. ప్రయాణికులు, బస్సు డ్రైవర్లు, కండెక్టర్లకు కూడా ఇబ్బంది ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ఇప్పటికైనా సంబందిత అధికారులు చొరవ చూపి, తాత్కాలికమైన మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని కోరారు.

# ప్రజల వద్దకు వైద్య సేవలు

**మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన**



రాజుపాళెం,మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలు అందించడం ఎంతో సంతోషంగా ఉందని ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు అన్నారు ఆదివారం టంగుటూరు గ్రామంలోని శ్రీ మదన గోపాల స్వామి ఆలయం ఆవరణంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు ఆ గ్రామానికి చెందిన బయపు రెడ్డి వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం జరిగింది ప్రొద్దుటూరు పట్టణంలోని యశస్వి హాస్పిటల్ ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు ఎం.అక్షిత్ సాయి, బాలాజీ హాస్పిటల్ దయా బెటాలజిస్ట్ వైద్యులు ఎం పవన్ కుమార్ రెడ్డి,ఉదయ్ స్ స్కిన్ హెయిర్ క్లినిక్ వైద్య నిపుణులు ఉదయ్ కిరణ్ రాజా, మణీంద్ర హాస్పిటల్ చిన్న పిల్లల వైద్య నిపుణులు బి. నాగ రవీంద్ర పాల్గొని వైద్య చికిత్సలు అందించారు సాయంత్రం వరకు ఈ వైద్య శిబిరం నిర్వహించారు అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులను అందజేశారు బిపీ, షుగర్ చర్మ వ్యాధులు కీళ్ల నొప్పులు ఉన్నవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యులు తెలియజేశారు దాదాపుగా 600 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి టిడిపి కడప పార్లమెంటరీ తెలుగు రైతు కార్యనిర్వక కార్యదర్శి కొట్టాల జగన్ మోహన్ రెడ్డి సహకారం అందించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకుడు ఖాదర్ బాషా ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి,విశ్వనాథ రెడ్డి,బయపురెడ్డి జగన్ మోహన్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చక్రాయపేటలో ఇసుక రీచ్‌లు పెట్టద్దు

**జెడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి**

చక్రాయపేట మేజర్ న్యూస్: మండలం లో ఇసుక రీచ్ లు పెట్టాలనే ఆలోచనను కూటమి ప్రభుత్వం మానుకోవాలని చక్రాయపేట జెడ్పీటీసీ శివ ప్రసాద్ రెడ్డి సూచించారు.కరువు మండలమైన చక్రాయపేట ప్రాంతం లో వర్షాలు సరిగ్గా కురవకపోవడం తో పంట పోలాలో ఉన్న రైతుల బోర్ల లో నీరు ఇంకి పోయాయని అన్నారు. కూటమి నాయకులు ఇసుక రీచ్ పెట్టాలని ఆలోచన ఉంటే వెలిగల్లు ప్రాజెక్టు నుండి నీరు పాపాఘ్ని కి వదిలిన తరువాత ఇసుక రీచ్ లు పెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. వైసీపీ హయాంలో బోర్లలో నీరు తక్కువ వస్తుందని ఎంపీ అవినాష్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా పాపాగ్ని నదిలో ఫిల్టర్లు వేయించి రైతుల పొలాలకు నీరు అందించామన్నారు. ఇసుక రీచ్ తమ మండలానికి వద్దనే విషయం పై జెడ్పీ మీటింగ్ లో కూడా ప్రస్తావిస్తమని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి ఇసుకు రీచ్ లు పెట్టకుండా అడ్డుకుంటామని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులకు మేలు చేయాలి గాని వారిని కష్టాల్లోకి నెట్టకండినీ హితవుపలికారు.

# శ్రీ భవానీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన చౌడేశ్వరి అమ్మవారు



చెన్నూరు, మేజర్‌న్యూస్: చెన్నూరులోని పడమటి వీధిలో వెలిసిన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి గుడిలో నిర్వహిస్తున్న దశరా శరనవరాత్రి వేడుకలలో భాగంగా 4వ రోజు శ్రీ భవానీ దేవి అలంకరణలో చౌడేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

# కార్యాలయం దేవాలయంతో సమానం

## వార్తకు స్పందన



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కార్యాలయాల సముదాయములోని విద్యాశాఖ అధికారి కార్యాలయము మిగతా కార్యాలయాలు అపరిశుభ్రతకు నిలయంగా ఉన్న విషయాన్ని సూర్య దినపత్రికలో వార్త ప్రచురితమైనది తాసిల్దార్ కార్యాలయం ఆవరణములో ఎంపీడీవో కార్యాలయ ఆవరణములో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయ ఆవరణంలో అధికారులు పరిశుభ్రత పై వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నారు మరో విషయం ఏంటంటే సాక్షాత్తు మండల విద్యాశాఖ అధికారులు తమ స్వచ్ఛందంగా పాల్గొని కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో వారికి కార్యాలయం పై ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుంది ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా కార్యాలయాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి మండల విద్యాశాఖ అధికారులు స్వచ్ఛందంగా వారే పాల్గొని తమ కార్యాలయం పరిశుభ్రంగా ఉంచుకోవడంలో వారు మిగతా వారికి ఆదర్శంగా నిలిచడం జరుగు తుంది వారి మాటలలో పనిచేసేకార్యాలయం దేవాలయము తో సమానం అని తమకు జీవితాన్ని ఇచ్చేటువంటి ప్రదేశమని అలాంటి ప్రదేశం పైన ప్రత్యేక శ్రద్ధ ఉండాలని ఇది ప్రతి ఒక్కరు కూడా గుర్తుంచుకోవాలని వారు కోరడం జరిగింది సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన సూర్య దినపత్రిక కూడా ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు

# సెలవు దినాలలో విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బంది




చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ప్రజలకు దగ్గర సంబంధం ఉండే కార్యాలయం తాసిల్దార్ కార్యాలయం ప్రస్తుతం తాసిల్దార్ కార్యాలయంలో నూతనంగా తాసిల్దారు పదవీ బాధ్యతలు తీసుకోవడంతో కార్యాలయ పనులు శరవేగంగా జరుగుతున్నాయి అనడంలో సందేహం లేదు ఆదివారం సెలవు దినం అయినప్పటికీ కూడా తాసిల్దారు మొదలుకొని అందరూ కూడా కార్యాలయంలోనే ఉంటూ వారు పనులను వేగంగా పూర్తి చేస్తున్నారు రెవెన్యూ సిబ్బంది చూపిస్తున్న నిబద్ధత పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ప్రజలకు అందుబాటులోకి సేవలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారు

# కొత్తపేటలో వృద్ధుని ఆత్మహత్య



పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండలం కొత్తపేట జడ్పీ హైస్కూల్ ఆవరణంలో కొత్తపేటకు చెందిన వెంకటస్వామి (67) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. గ్రామస్తుల కథనం మేరకు వెంకటస్వామి గత కొన్ని రోజుల నుండి గ్రామంలో ఉండడం లేదని, కేవలం పెన్షన్ తీసుకుని వెళ్ళిపోయే వారని, ఈసారి కూడా పింఛన్ కోసం కొత్తపేటకు వచ్చి ఆ డబ్బులతో గత కొన్ని రోజులుగా తాగి తరచుగా గ్రామస్తులతో గొడవ పడుతూ ఉండేవారని, మరి ఏమైందో తెలియదు కానీ ఆదివారం ఉదయం చెట్టుకు వేలాడుతూ కనిపించారని తెలియజేశారు. గ్రామస్తుల సమాచారం మేరకు పుల్లంపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కృష్ణానగర్ దొంగ అరెస్ట్

## బంగారం, నగదు స్వాధీనం



రాజంపేట,మేజర్ న్యూస్ రాజంపేట కృష్ణ నగర్‌లో గత నెల 10వ తేదీ జరిగిన దోపిడీ ఘటనలో దొంగను అరెస్ట్ చేసిన పట్టణ పోలీసులు ఆదివారం మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో రాజంపేట డిఎస్పి ఎం సుధాకర్ వివరాలు వెల్లడించారు.బాధితుడు కొప్పు నాగరాజు ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారనీ, రాజంపేట పోలీసులు బృందాలుగా ఏర్పడి వారికున్న సమాచారం మేరకు కృష్ణాజిల్లా గుడివాడకు చెందిన వేములపల్లి విజయ్ కుమార్‌ను రాజంపేట రైల్వే స్టేషన్ వద్ద అదుపు లోనికి తీసుకున్నారన్నారు. ముద్దాయి వద్ద నుంచి 6 లక్షలా 93వేలా 800 విలువ గల బంగారు నగలు, 9 వేలా 650 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నారు.ముద్దాయిని రిమాండ్ కు తరలించారు అని మీడియా సమావేశంలో డిఎస్పి ఎం సుధాకర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ. యల్లంరాజు, ఎస్సై. లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఎస్సై. నాగేశ్వరావు ఏఎస్ఐ. వర్మ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పారదర్శకంగా నూతన మద్యం పాలసి

## అన్నమయ్య జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ మధుసూదన్



రాజంపేట, మేజర్ న్యూస్ పారదర్శకంగా నూతన ఎక్సైజ్ పాలసీ ఉంటుందని, మద్యం దుకాణాల ఎంపిక లాటరీ పద్ధతి లోనే ఉంటుందని అన్నమయ్య జిల్లా ఎక్సైజ్‌శాఖ సూపరింటెండెంట్ మధుసూదన్ తెలియజేశారు. రాజంపేటలో ఆదివారం ఆయన మీడియా సమావేశం నిర్వహిం చారు. ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ సి.ఐ మల్లిక ఈ సమావేశంలో పాల్గొన్నారు. అన్న మయ్య జిల్లా పరిధిలోకి వచ్చే అన్ని ప్రాంతాలలో మద్యం దుకాణాల ఎంపిక ప్రక్రియకు దరఖాస్తుల స్వీకరణపై వివరాలు వెల్లడించారు. ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ రాజంపేటలో 01 వతేది నుంచి10 వతేది సాయంత్రం 5 గంటల వరకు స్వీకరణ జరుగుతుందని, దరఖాస్తుదారుడు తమ దరఖాస్తు లను స్వయంగా ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ గాని ఆన్లైన్లోగాని సులభతరంగా చేసుకోవచ్చని తెలిపారు.ఈనెల పీలేరు రోడ్ రాయచోటి లయా గార్డెన్స్ పుష్పమి గ్రూప్ ఆఫ్ ఫంక్షన్ హాల్‌లో లాటరీ ద్వారా 11వతేది ఉదయం 8 గంటలకు ఎంపిక జరుగుతుందని తెలిపారు.

# పాము కాటుకు గురై వ్యక్తి మృతి

## కుటుంబ పెద్ద మృతితో తీవ్ర విషాదం

## ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తుల వినతి



ములకలచెరువు, మేజర్ న్యూస్ : ములకలచెరువు మండల కేంద్రం లోని టమోటా మార్కెట్ వెనుక వైపున నల్ల గుట్టలో తాపీ మేస్త్రి అజయ్ కుమార్ కుటుంబం నివసిస్తోంది. టమోటా మార్కెట్లో కూలి పని చేస్తున్న భార్యను మాట్లాడేందుకు అజయ్ కుమార్ (35) అనే వ్యక్తి వెళ్తుండగా.. పాము అటుగా వచ్చిన అజయ్ కుమార్‌ను కాటు వేసింది.పాము కాటు వేసిన విషయాన్ని చుట్టు పక్కల వారు చూసి వెంటనే చంపి వేశారు. తాపీ మేస్త్రి పని చేస్తూ కుటుం బాన్ని పోషిం చుకుం టున్న అజయ్ కుమార్ పాము కాటుకు గురై మృతి చెందడంతో ఆకుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. మృతుడికి భార్యతో పాటు ముగ్గురు కుమార్తెలు సంతానంగా ఉన్నారు. పాము కాటుకు గురై అజయ్ కుమార్ మృతి చెందాడు అన్న విషయం తెలుసు కున్న నల్లగుట్టలో నివసిస్తున్న వారు మృతుడి ఇంటికి చేరుకొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఆ భగవంతుడు చిన్నచూపు చూశాడు అంటూ పలువురు బాధను వ్యక్తం చేశారు.మృతుడి భార్య , కుమార్తెల రోదనతో ఆ ప్రాంతం విషాదంలో మునిగిపో యింది. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకో వాలని ములకల చెరువు వాసులు కోరుతున్నారు.

# వర్షం కోసం మల్లూరు అమ్మకు బోనాలు



చిన్నమండెం మేజర్ న్యూస్ మండలంలోని మల్లూరు కొత్త పల్లి గ్రామాల మధ్య గల మాండవి నది ఒడ్డున వెలిసిన మల్లూరు అమ్మకు ఆదివారం వర్షం కోసం గ్రామ స్తులు బోనాలు అర్పించారు. కొత్తపల్లి గ్రామ పంచాయతీలోని శ్రీరామ్ నగర్ కాలనీ వాసులు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బలి పిల్లలను వెంట తీసుకొని ట్రాక్టర్ ద్వారా అమ్మవారికి భాజా భజంత్రీలతో మేళ తాళాల మధ్య బాణాసంచాలతో గ్రామము నుండి ఊరేగింపుగా కిలోమీటర్ దూరంలో ఉన్న అమ్మవారి గుడికి వెళ్లి అక్కడ పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు భక్తులకు పంచిపెట్టి అనంతరం అమ్మవారికి బలి పిల్లలను బలి ఇవ్వడం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో ఊరు పెద్దలైన వెంకటరమణ చల్లా ఆదిరెడ్డి చల్ల రెడ్డన్న చిన్న రెడ్డి అరవిందు రెడ్డయ్య సాంబశివ నాగంజి విడగొట్టు వెంకటేశు లచ్చుమయ్య మరియు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని వర్షం కోసం ఘనంగా చేయడం జరిగినట్లు వారు తెలిపారు.

# పాలేటమ్మ, మంచాలమ్మకు బోనాలు



సుండుపల్లె మేజర్ న్యూస్ మండల పరిధిలోని జి రెడ్డి వారి పల్లె పంచాయతి తొగటపల్లెకు చెందిన విశ్వనాథ్ కుటుంబ సభ్యులు పాలెటమ్మ, మంచాలమ్మ అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. ఆదివారం గ్రామంలోని పాలేటమ్మ, మంచాలమ్మా ఆలయాలకు మంగళ వాయిద్యాలతో వెళ్ళి ప్రత్యేక పూజలు చేయించి పూల మాలలతో అలంకరించి అర్చనలు చేయించుకుని అమ్మవార్లను దర్శించుకున్నారు. పాలే టమ్మ ఆలయం వద్ద విశ్వనాథ్ తలనీలాలు సమర్పించారు.

# క్రమశిక్షణ సాంప్రదాయాలు గౌరవించాలి

## విభాగ్ సంఘ అధ్యక్షుడు రవీంద్రనాథ్



సుండుపల్లి మేజర్ న్యూస్ క్రమశిక్షణ సాంప్రదాయాలు గౌరవించి మంచి అలవాట్లు నేర్చుకోవాలని తిరుపతి చిత్తూరు అన్నమయ్య జిల్లాల విభాగ్ సంగ్ చాలక్ (అధ్యక్షుడు) రవీంద్ర నాథ్ పేర్కొన్నారు. స్థానిక ఎంసిఆర్ కళ్యాణ మండపంలో ఆదివారం పదవ తరగతి ఆ పైన చదివిన విద్యార్థులకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ ఆధ్వర్యంలో మూడు రోజుల శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 100 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన రాష్ట్రీ య స్వయం సేవక్ సంఘ్ సమాజ హిత కార్యక్రమాలను అనేకం పిల్లల కోసం చేస్తుందని పిల్లల్లోని సంస్కారాన్ని పెంచుటకు బాల సంస్కార కేంద్రాలు విద్యా కేంద్రాలను రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ విద్యార్థుల్లో చైతన్యం తీసుకొస్తున్నారని తెలిపారు కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘ నాయకులు రవీంద్రనాయుడు సుబ్బరాజు సత్యనారాయణ నాయుడు శ్యామసుందర్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# గాయపడ్డ పాత్రికేయుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాలకృష్ణ యాదవ్‌కు ది మదనపల్లె ప్రెస్‌క్లబ్ ద్వారా రూ.11 వేలు అందించడం సంతోషంగా ఉందని పాత్రికేయులు పేర్కొన్నారు. సుదీర్ఘ కాలంగా మదన పల్లెలో పాత్రికేయ వృత్తిలో వున్న బాలకృష్ణయాదవ్ ఇటీవలి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. మణికట్టు విరగడంతో కట్టుకుని ఆరు వారాల పాటు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. విశ్రాంతి తీసుకుంటున్న బాలకృష్ణ యాదవ్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ది మదనపల్లె ప్రెస్‌క్లబ్ తరుపున రూ.3వేల, పాత్రికేయులు తరుపున రూ.8వేలు అందజేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కూష్మాండ దేవి అలంకారంలో ఉదయగిరి ఎల్లమ్మ



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా రాజంపేట పట్టణం మన్నూరులో వెలసిన శ్రీ శ్రీ శ్రీ ఉదయగిరి ఎల్లమ్మ తల్లి ఆదివారం కూష్మాండదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు కొర్రపాటి రవి మోహన్‌స్వామి, కొర్రపాటి నవీన్‌కుమార్ స్వామి అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి, భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. బోయినపల్లెకు చెందిన ఉభయ దారులు రాములమ్మ, వారి కుమారుడు దినేష్ రెడ్డి పంచామృతం భక్తులకు అందించారు.

# గజలక్ష్మి అలంకారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన ఒంటిమిట్ట మెయిన్ బజార్‌లో ఉన్న అమ్మవారి శాలలో ఆదివారం నాలుగవ రోజు మండల పురోహితులు, అమ్మవారిశాల అర్చకులు ఏలేశ్వరం. గురుస్వామి శర్మ ఆధ్వర్యంలో ఉదయం అదనపు అర్చకులు రామా వజుల. శ్రీకాంత్ శర్మ, ఏలేశ్వరం. బాల గురునాథ శర్మ, ఏలేశ్వరం. గురు దీక్షిత్ శర్మ, పురాణం .జయేంద్ర శర్మ కన్యకా పరమేశ్వరి మాతకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా మహాగణపతి పూజ, పంచ పాలక ,అష్టదిక్పాలక, నవగ్రహ, అమ్మవారి ప్రధాన కలిశ మంటపారాధన, అమ్మవారి మూల,ఉత్సవ వరులకు పురుష సూక్త, లక్ష్మీ సూక్త ప్రకారంగా శాస్త్రోక్తంగా పంచామృత అభిషేకాలు, నూతన వస్త్రధారణ, కనక భూషణ పుష్ప తరువులతో ప్రత్యేక అలంకరణ, సహస్రనామార్చన, అష్టోత్తర కుంకు మార్చన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం అమ్మవారికి మహా నివేదన, మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగము నిర్వహించడం జరిగింది. ఆర్యవైశ్యులు భక్తిశ్రద్ధలతో ఆలయానికి వచ్చి అర్చకులు అమ్మవారికి నిర్వహించే పూజా కార్యక్రమాల్లో పాల్గొని మంగళ హారతి తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం శ్రీ కన్యకా పరమేశ్వరి మాత గజలక్ష్మి దేవి అలంకారంలో ఆలయానికి వచ్చిన భక్తులకు దర్శనభాగ్యం కల్పించింది. ఈ సందర్భంగా ఆలయమంతా అమ్మవారి సంకీర్తనలతో మార్మోగింది.

# త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన విజయ దుర్గా దేవి



సిద్ధవటం, మేజర్ న్యూస్ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సిద్ధ వటం మండలం ఉప్పరపల్లి గ్రామ పంచాయతీలోని సాయి నగర్ లో నాలుగో రోజున విజయదుర్గాదేవి భక్తులకు లలితా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అమ్మవారికి27 కలిశాలతో విశేష అభిషేకం నిర్వహించారు ఆదివారం సాయంత్రం అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు పసుపు కుంకుమ సమర్పించారు విగ్రహ దాత పుత్త రామచంద్రయ్య కుమారులు పుత్త బాబు,పుత్త నాగభూషణం వారి కుటుంబ సభ్యులు అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా పుత్తబాబు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా దసరా వేడుకలు ఘనంగా శరన్నవ రాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయని ప్రతి కుటుంబంలో అమ్మవారి అనుగ్రహం ఉండి వ్యాపార ఉద్యోగ పంట పొలాల్లో అభివృద్ధి చెందాలని అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన అన్నారు దసరా పండుగ పర్వదినాన అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేక కోలాటాలు, భాజా భజంత్రీల మధ్య గ్రామోత్సవం జరిపి నిమజ్జన కార్యక్రమాలు జరుగుతాయి అని అన్నారు.

# పేరేమో రైల్వేకోడూరు ... మరి ఆగే రైళ్ల సంగతేంటి?

## తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు ...రైల్వే కోడూరులో రైళ్లు ఆపాలని వినతి




రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ ఆ ఊరి పేరులోనే రైల్వే ఉంది. కానీ అక్కడ ప్రజలకు అనుకూలంగా నిలవాల్సిన రైళ్లు మాత్రం ఆగవు. నాయకులు పెద్ద పెద్ద హామీలు ఇస్తారు, తర్వాత ఆ హామీలను అటకెక్కిస్తారు. ఇంతకీ ఆ ఊరు పేరు ఏంటి అంటారా, అదేనండి నియోజకవర్గ కేంద్రం అయినా రైల్వే కోడూరు. ఉద్యానవన పంటలకు అడ్డాగా, మెజారిటీ పంటలైన మామిడి, బొప్పాయి, అరటి భారీగా సాగు చేసే ఈ ప్రాంతంలో అనేకమంది వ్యాపారస్తులు వస్తూ పోతూ ఉంటారు. దీనికి తోడు రైల్వేకోడూరు ప్రాంతం నుండి సుధీర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే విద్యార్థులు, ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేసే ఉద్యోగస్తులు, ఇతర రాష్ట్రా ల నుండి వచ్చే వ్యాపారస్తులకు ఇక్కడికి రావాలంటే తిరుపతి లేక రేణిగుంటకు వెళ్లి అక్కడినుండి రోడ్డు మార్గం గుండా రైల్వే కోడూరుకి రావాల్సిందే. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కుటుంబానికి రైల్వే కోడూరు ప్రాంతంపై ప్రత్యేక అనుబంధం ఉంది, రాజంపేట ఎంపీగా పనిచేస్తున్న మిథున్ రెడ్డికి కూడా రైల్వే కోడూరుతో మంచి అను బంధం ఉంది. ఇక్కడ టిడిపి, బిజెపి, జనసేన నాయకులు ఉన్న రైల్వే కోడూరులో కనీసం రైళ్ల నిలుపుదల కూడా లేకపోవడం, ఏదో ఒకటి నిలుపుతుండడంతో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు రైల్వే కోడూరు పరిస్థితి తయారయింది. నాయకులు ఉన్నారు కానీ ప్రజల ఇబ్బందులను పట్టించుకునే నాధుడే కరువయ్యారని పలువురు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజల ఇబ్బందులను పట్టించుకోండి సార్!**

రైల్వేకోడూరులో ట్రైన్స్ స్టాపింగ్ లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోడూరుకి రైల్వే కోడూరు అనే పేరు ఉన్నప్పటికీ అందుకు ఎటువంటి ప్రయోజనం లేకపోయిందనీ ,ఎందుకంటే రైల్వే కోడూరులో ట్రైన్స్ స్టాపింగ్ లేకపోవడం విడ్డూరంగా ఉందంటున్నారు ప్రజలు. చెన్నై ఎక్స్ప్రెస్ మరియు సూపర్ ఎక్స్ప్రెస్ ట్రైన్లు, హరిప్రియ ఎక్స్ప్రెస్ గతంలో స్టాపింగ్ ఉన్నా, ట్రైన్లు గత కొద్దికాలంగా స్టాపింగ్ లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెన్నైకి వెళ్లి వ్యాపారం చేసుకుని తిరుగు ప్రయాణంలో సూపర్ ఎక్స్ప్రెస్, చెన్నై దాదర్ అందరికీ అనుకూలంగా ఉండేది.అయితే ఇప్పుడు ఆ అవకాశం లేకపోయిందనీ, ఈ ట్రైన్లు స్టాపింగ్ లేక రైల్వే కోడూరులో ప్రజలు వ్యాపారస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, కోడూరులో స్టాఫింగ్ లేకపోవడం చాలా ఆశ్చర్యకరంగా ఉందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓట్ల కోసం నానా హామీలు ఇచ్చే నాయకులు కలిసికట్టుగా పోరాడాలని కోరుతున్నారు. ఇప్పటికైనా రైల్వే అధికారులు ప్రజా ప్రతినిధులు కలుగజేసుకొని ప్రజల ప్రయోజనార్థం వారు మరలా రైల్వే కోడూరు లో ప్రతి ట్రైన్ స్టాపింగ్ వచ్చేలా చొరవ తీసుకోవాలని లేకపోతే ప్రజలే పోరాడి సాధించు కునేలా భవిష్యత్ కార్యాచరణను రూపొందించే అవకాశం ఉందని పలువురు తెలియజేశారు.

# బొప్పాయి ధరపై వారం రోజుల్లో పరిష్కారం చూపుతాం : జెసి



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ రైల్వే కోడూరు నియోజకవర్గంలో బొప్పాయి రైతులను, దళారులు ధర తగ్గించి, సూట్ పేరుతో మోసం చేస్తున్నారని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, నాయకత్వంలో శని వారం రైతులతో, అధికారులతో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్‌తో రాయచోటి కలెక్టర్ ఆఫీస్‌లో సమావేశం ఏర్పాటు చేసి చర్చించారు. వ్యాపారస్తులు, దళారులను జాయింట్ కలెక్టర్ ఆహ్వానించగా హాజరు కాలేదు. ఈ విషయంపై జాయింట్ కలెక్టర్ ఆగ్రహ వ్యక్తం చేశారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వారంలోగా రైల్వే కోడూరులోనే రాజంపేట సబ్ కలెక్టర్, డి.ఎస్.పి, ఆధ్వర్యంలో రైల్వే కోడూరులో జాయింట్ మీటింగు ఏర్పాటు చేయాలని, మార్కెటింగ్ ఎడి త్యాగరాజుని ఆదేశించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, మాట్లాడుతూ బొప్పాయి విత్తనాలు, కేజీ నాలుగు లక్షలతో అమ్ముతున్నారని, వాటిని కల్తీ చేయడం వల్ల, నాసిరక విత్తనాలు, మొలకెత్తక, రైతు నష్టపోతున్నారు అన్నారు. వీటికి కూడా దళారులపై ఆధారపడాల్సి వస్తుందని, ప్రభుత్వమే సబ్సిడీ విత్తనాలు, కొనుగోలు చేసి రైతులకు అందించాలని విజ్ఞప్తి చేశారు. వారం రోజుల్లో, సబ్ కలెక్టర్, డిఎస్పి, ఎమ్మార్వో, ఆధ్వర్యంలో, జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి, వ్యాపారస్తులకు,వివరించి చెప్పాలని, వారు వినుకోకపోతే, చట్టపకారం, చర్యలు తీసుకుంటా మని, జాయింట్ కలెక్టర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో, ఆర్టికల్చర్ జిల్లా అధికారి, రవిచంద్ర,, మార్కెటింగ్ అధికారులు, మనోహర్, మహేష్, మనోజు, రాజంపేట నుండి, బాబు సార్, రైతు సంఘాల ప్రేమ్చంద్, ఆదినారాయణ, వెంకటన్న, శ్రీని వాసులు, సుగవాసి, నవీన్ కుమార్, పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ముక్కా వరలక్ష్మి



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ రైల్వేకోడూరు పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహ కళ్యాణమండపంలో ఓబులవారిపల్లి మండలం, సంజీవపురం గ్రామ వాస్తవ్యులు షేక్ కరిముల్లా, మస్తానీ గారి ఆహ్వానం మేరకు వారి కుమార్తె అఫ్రోజ్ వెడ్స్ మౌలా నీఖా వేడుకకు రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి హాజరై ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకుడు, అభిమానులు పాల్గొన్నారు.

# వెండి కవచం అలంకరణలో చౌడేశ్వరీ దేవి దర్శనం



మదనపల్లె, మేజర్ న్యూస్ : పట్టణంలోని నీరుగట్టు వారిపల్లి నందు వెలసిన శ్రీచౌడేశ్వరి దేవి ఆలయంలో కన్నుల పండుగలా శరన్నవ రాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా నాలుగవ రోజైన ఆదివారం శ్రీచౌడే శ్వరి అమ్మవారు వెండికవచం అలం కరణలో భక్తులకు దర్శన మిచ్చారు. ఇందులో భాగంగా అమ్మవారిని పుష్పాలతో విశేషంగా అలంకరించి, ఆలయాన్ని విద్యుత్‌దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. భక్తులకు ఉదయం అల్పాహారం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఆలయ కమిటీ పూర్తి స్థాయిలో ఏర్పాటు చేశారు. అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకొని తీర్థ,ప్రసాదాలు స్వీకరించి చౌడేశ్వరి అమ్మవారి కృపా కటాక్షానికి పాత్రులు అయ్యారని కమిటీ అధ్యక్షులు పురాణం చంద్రశేఖర్ తెలిపారు. ఆలయంలో రోజు జరిగే అభిషేకం, పంచామృతాభిషేకం, పూజ ల్లో భక్తులు పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి బండి పవన్‌కుమార్, కోశాధికారి రత్నమయ్య పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
07 అక్టోబర్ 2024

# తోట ఉత్సవంలో దర్శనమిచ్చిన జగన్మోహిని అమ్మవారు

బద్వేలు, మేజర్‌న్యూస్: దసరా బ్రహ్మోత్సవాలలో భాగంగా పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్లో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయమునందు శుక్రవారం ఆదివారం అత్యంత కనుల పండుగగా తోట ఉత్సవంలో జగన్మోహిని అలంకారంలో దర్శనమిచ్చారు. ఆలయ శాశ్వత ధర్మకర్త ప్రొద్దుటూరు కిషోర్ అధ్యక్షులు దేవత సురేంద్ర ఉపాధ్యక్షులు వడ్లపూటి నాగభూషణం వారు మాట్లాడుతూ దసరా బ్రహ్మోత్సవాల భాగంలో నాలుగో రోజు తోట ఉత్సవాన్ని ఆలయ సన్నిధానంలో పచ్చని చెట్ల ఆహ్లాదకరమైన పూల చెట్లతో వివిధ రకాల దేవతామూర్తుల బొమ్మలమధ్య ఉద్యానవనం ఏర్పాటు చేసి వివిధ రకాల పుష్పాలతో పండ్ల రకాతో ఆలయ ప్రాంగాన్ని అలంకరించి కనువిందులుగా ఏర్పాటు చేశామన్నారు.మరియు వివిధ రకాల కూరగాయలతో దేవదామూర్తుల చిత్రాలను ఏర్పాటు చేశారు. తోటలో నీటి కొలనలు వివిధ ఆకృతులతో ఏర్పాటు చేయడంతో భక్తులనువిశేషంగాఆకట్టుకున్నాయి. సాయంత్రం వేళలో ఉభయ కర్తలకు ఆలయ ప్రధాన అర్చకులు ఓరుగంటి సీతారామశాస్త్రి ఆధ్వర్యంలో ఉభయకర్తలకు విశేష పూజాది కార్యక్రమాలు నిర్వహించి న అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అమ్మవారి నీ భక్తులు దర్శించుకునే విధంగ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. అమ్మవారిని వేలాది మంది భక్తులు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని కాయాకర్పూరాల అర్పించి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంత రం యువజన సంఘం ఆధ్వర్యంలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు అమ్మవారికి ప్రీతికరమైన లడ్డూప్రసాదాలనుపంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాఅధ్యక్షులు లక్ష్మణరావు, చిన్న సుబ్బరాయుడు కార్యదర్శి సత్యనారాయణ సహాయ కార్యదర్శి చిప్పగిరి ఆంజనేయులు సుధాకర్. కోశాధికారి మల్లికార్జున కమిటీ సభ్యులు సత్యం ఓలేటి



రమణ యల్లనూరు రమణ మధుళ్ళపల్లె వాసు సుబ్బరాజా చిన్ని శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### అమ్మవారి శాలలో..

దేవి నవరాత్రుల ఉత్సవాలు భాగంగా శ్రీ కన్యక పరమేశ్వరి దేవస్థానంలో నాలుగవ రోజు శ్రీ పార్వతి దేవి అలంకారంలో దర్శన మించిన వాసవి మాత..

### మహాలక్ష్మి దేవస్థానంలో...

బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాలక్ష్మి దేవస్థానం నందు నాలుగో రోజు ఆదివారం శ్రీ విద్యాలక్ష్మి అలంకారముతో దర్శనం ఇచ్చిన అమ్మవారు.

### కోదండ రాముని సన్నిది లో..

నవరాత్రి సంబరాలలో భాగంగా నాలుగవ రోజు ఆదివారం శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం నందు శ్రీ వామనా వతారంలో భక్తులకు దర్శనమిచ్చారు..

# గాయత్రీదేవి అలంకారంలో అమ్మవారు



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలో వెలసిన అమ్మవారిశాలలో ఆదివారం అమ్మవారు గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ కమిటీ, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి సంఘం, దసరా ఉత్సవ కమిటీ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్- వనిత క్లబ్, ఆవోపా సలహా సంఘం, వాసవి ఫంక్షన్ హాల్ కమిటీ, ఆర్యవైశ్య వైకుంఠ సేవా కమిటీ, ఆలయ ప్రధాన అర్చకులు శంకర యోగి నవీన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలోఈ కార్యక్రమం నిర్వహించారు. విశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రజలందరూ చల్లగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కొత్త రవికుమార్, వాసవి క్లబ్ అధ్యక్షుడు సగళ మహేంద్ర ఆవోపా అధ్యక్షుడు దినేష్ సంఘ నాయకులు కామిశెట్టి త్రివేణి కుమార్, మిట్ట కరుణాకర్, మిట్ట శ్రీహరి, మేడ హరి, కాంబోజి గంగాధర, మిట్ట రామ్మోహన్ రావు, మేడ సాయిబాబా, టీచర్ మేడ హరిచంద్ర ప్రసాద్, సుబ్రహ్మణ్యం, పెనుజూరు నాగభూషణం, మేడా రమణయ్య, వాసవి కాలనీ వినోద్, సోము తదితరులు పాల్గొన్నారు.

# నేడు పూర్వ విద్యార్థుల కలయిక గురువులకు సన్మానం

చిన్నమండెం, మేజర్‌న్యూస్ : నేడు పూర్వ విద్యార్థుల కలయిక అనంతరం వారికి విద్యాబోధన చేసిన గురువులకు సన్మాన సభ ఏర్పాటు చేయనున్నట్లు 1987 88 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ టీం లీడర్లు చంద్రశేఖర్, శ్రీహరి, సహవిద్యార్థులు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమానికి చిన్న మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 87-88 సంవత్సరం 10వ తరగతి విద్యార్థుల ప్రతి ఒక్కరు తప్పక హాజరుకావాలని కోరారు.

# శ్రీ లలితాదేవి అలంకారంలో అమ్మవారు

(మొదటి పేజీ తరువాయి)

కరమైన కుంకుమార్చనలు మహిళలచే నిర్వహించబడునని అదేవిధంగా హెూమాలు అభిషేకాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ పూజ కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన అన్నారు. నవరాత్రులలో హెూమాలు నిర్వహించడం వల్ల రాష్ట్రంలోని ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లుతారని రైతన్నలు పాడిపంటలతో ఆనందంగా ఉంటారని తెలిపారు. ఈ హెూమాధి కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని అమ్మవారి కృపకు పాల్గొనాలని ఆయన కోరారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో యోగివేమన యూనివర్సిటీ ఈసి మెంబర్ కొండపల్లి చిన్న సుబ్బారావు సివి నాగేశ్వరరావు వార్త రమణ విష్ణుప్రియా టెక్స్టోరియం అధినేత నాగేంద్ర పత్తి టెక్సటోరియం అధినేత పత్తినరసింహ ఉపాధ్యాయుడు చక్రపాణి అమ్మవారిని దర్శించుకున్నారు అనంతరం వారినీ సుబ్బరాయుడు స్వామి పట్టు శాలవల తో సత్కరించారు ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలోరాజేష్ బ్రహ్మయ్య. రోబో నెట్ రాము తదితరులు పాల్గొన్నారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

# పెద్ద కుడాల గ్రామంలో పంటలను పరిశీలించిన జాయింట్ కమిషనర్



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలం లోని పెద్ద కులాల గ్రామంలో ఆదివారం ఉపాధి హామీ పనితీరును పరిశీలించిన జాయింట్ కమిషనర్ శివప్రసాద్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద కూడాల గ్రామంలో ఉపాధి హామి వర్కులో ఆర్టికల్చర్‌లో మొక్కలు నాటిన తోటలను పరిశీలించి ఆ రైతులను వారం పాటు పనులు చేయించుకోండని రైతులకు చెప్పగా రైతులు ఈ భూములు విలువైన భూములు ఈ భూములలో వారం పాటు పనులు చేయిస్తే మాకు చాలా నష్టం వస్తుంది అని ఆయనకు బదులిచ్చారు. అలాగే మాస్టర్ బిల్లులు పడుతున్నాయా లేదా రైతులను ఆరా తీశారు రైతులు ప్రతినెల మాస్టర్ బిల్లులు పడుతున్నాయి కానీ మిగతా బిల్లులు సరిగా పడడం లేదని ఆయనకు విన్నవించారు. త్వరలో బిల్లులు పడేలా చేస్తామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ డి సుబ్బారెడ్డి, ఏవో లోకేశ్వరరావు, ఏపీవో గంగరాజు, ఉపాదా మీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



శ్రీ ఈశ్వరి దేవి మఠంలో శ్రీ అన్నపూర్ణ దేవి అమ్మవారి అలంకలో భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ జగన్మాత ఈశ్వరి దేవి అమ్మవారు

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీల్లో కమలాపురం కుర్రోడి ప్రతిభ




కమలాపురం, మేజర్‌న్యూస్: కమలాపురం పట్టణానికి చెందిన ఎస్. మహ్మద్ సూఫియాన్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీల్లో ప్రతిభ కనబరిచి ప్రథమ స్థా నంలో నిలిచి బంగారు పతకం అందుకున్నాడు. సూఫియాన్ కడప నగరంలోని డా. వైఎస్సార్ స్పోర్ట్స్ స్కూల్ 8వ తరగతి చదువుతున్నాడు. ఈ నెల 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు రాజమండ్రిలో జరిగిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అండర్ -14 బాలుర విభాగం కిడ్స్ జావలిన్ త్రో ఈవెంట్లో అత్యుత్తమ ప్రతభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించాడు. ఈ నెల 18 తేదీలోపు నేషనల్ సెలక్షన్ లిస్ట్ వస్తుందని, అందులో సూఫియాన్ పేరు తప్పక వస్తుందని కోచ్ వెంకటేశ్వర రావ్ ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా స్పోర్ట్స్ స్కూల్ ఎస్కీ జగన్మోహన్రెడ్డి సూఫియాన్ను. కోచ్ వెంకటేశ్వర రావు అభినందించారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2000-2022 విద్యా సంవత్సరంలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. కదిరి రోడ్డులో ఉన్న విజయ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో అప్పటి ప్రిన్సిపల్ అంకిరెడ్డి అధ్యక్షతన పూర్వపు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. మిగతా అధ్యాపక బృందానికి విద్యార్థులు అంతా కలిసి సన్మానం చేసి ఘనంగా సత్కరించారు. అలాగే దాదాపు 23 సంవత్సరాల తరవాత కలిసి మెలిసి ఒకరికొకర్రి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తుకు ఉపయోగపడే పలు విషయాలని అధ్యాపకులు వివరించారు. భవిష్యత్తులో అందరూ నీతి నిజాయితీతో జీవనం సాగిస్తూ పదిమందికి సహాయం చేసేలా ఉండాలని సూచించారు.

# కాలువలో కొట్టుకుపోతున్న వారిని రక్షించిన యువకులు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: మైదుకూరు మండలం కొత్తపల్లి కాలువ నుంచి బ్రహ్మం సాగర్ నీళ్ల వెళ్లే కాలువలో కొట్టుకుపోతున్న ముగ్గురిని అటుగా వెళ్తున్న బ్రహ్మంగారిమఠం సోమిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువకులు సాయి కాపాడారు. భైరవకోనకు వెళ్లి వస్తున్న సమయంలో కాలువలు దిగిన వ్యక్తులు అదుపు తప్పి కాలువలు పడిపోయారు. దీంతో బాలుడికి ఈత రాకపోవడంతో నీటి ప్రవాహానికి కొట్టుకుపోతున్న సమయంలో స్థానికులు కేక వేశారు. దీంతో ఈడ మడక సాయి అనే యువకుడు చాకచక్యంగా కాలువలోకి దిగి వెంటనే వారిని రక్షించారు. స్థానికులు పలువురు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసి రెడ్డి ఆ యువకుడుని అభినందించారు.

# కాంగ్రెస్‌కు మంచి రోజులు వస్తున్నాయ్

### పింఛన్ తప్ప మిగతా హామీలు అమలు కాలేదు
### వైకాపా ప్రతిపక్షంగా వైఫల్యం - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వస్తున్నాయ్ అని ఆ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి రోజు రోజుకు ప్రజాదరణ పెరుగుతుందని, ఏపిలో కూడా పుంజుకుంటున్నట్లు వెల్లడించారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మంచి మెజార్టీతో అధికారంలోకి రాబోతోందని, అలాగే జమ్మూ కాశ్మీర్లో నేషనల్ కాన్ఫరెన్స్‌తో కలిసి అధికారంలోకి రానుందని ఎక్సిట్ పోల్ తెలిపాయన్నారు. ఇప్పటికే మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ సొంతంగా అధికారంలో ఉందన్నారు. 6 రాష్ట్రాల్లో ఇండియా కూటమి అధికారంలో ఉన్నాయన్నారు. టిడిపి కూటమి పాలనలో రాష్ట్ర పరిస్థితి పెనం మీద నుండి మండే నిప్పుల పొయ్యిలో పడ్డట్లు తయారైందన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో సామాజిక ఫించన్లు అమలు తప్ప మిగతా హామీలు అమలు కాలేదన్నారు. ఉచిత ఇసుక విధానం తుస్సుమందని, విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో దాదాపు రూ.20 కోట్లు అదనపు భారం ప్రజలపై ప్రభుత్వం మోపేందుకు సిద్ధంగా ఉందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, షర్మిలారెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ నైతృత్వంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం, రాహుల్ గాంధీ ప్రధాని కావడం తథ్యమని తులసిరెడ్డి అన్నారు. వైకాపా అధికార పార్టీగా, ప్రతిపక్ష పార్టీగా వైఫల్యం చెందిందని విమర్శించారు.

## సాంకేతిక కేంద్రాన్ని తరలించే జీవో 56ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

### రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: సూక్ష్మ చిన్న మధ్య తరహా సంస్థల సాంకేతిక కేంద్రం ఎంఎస్ఎంఈని కొప్పర్తి నుండి అమరావతికి తరలింపు కోసం ఇచ్చిన జీవో 56ను ఎన్డీయే కూటమి ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని పిడియస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న డిమాండ్ చేశారు ఆదివారం ఆ యూనియన్ రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వివిధ రంగాల్లో శిక్షణ నైపుణ్యం మార్కెటింగ్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పారిశ్రామిక కేంద్రంలో ఏర్పాటుచేసిన సూక్ష్మ చిన్న మధ్య తరహా సంస్థల సాంకేతిక కేంద్రం ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్ను ద్వారా అనేక మంది కడప జిల్లా నిరుద్యోగులకు ఉపయోగ పడుతుందని చెప్పారు అలాంటి వాటిని ఇంకా అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వం అమరావతికి తరలించే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు ఆ జీవో నెంబర్ 56 ను తక్షణమే ఉపసం హరించుకోకపోతే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు ఇదివరకే విశాఖలో తర్వాత కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామిక కేంద్రంలో ఉత్తర బ్లాక్ లో 250 కోట్ల అంచనా వ్యయంతో 19.5 ఎకరాల విస్తరణంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింద న్నారు.ఈ ఎంఎస్ఎంఈ టెక్నాలజీ ట్రైనింగ్ సెంటర్ ద్వారా యువతకు ప్రపంచస్థాయి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ తో పాటు వివిధ ఇంజనీరింగ్ టెక్నాలజీ కోర్సులు డిప్లమా ప్రోగ్రాములు అందిస్తారని ఇటువంటి అత్యాధునిక టెక్నాలజీ కలిగిన సంస్థను కొప్పర్తి పారిశ్రామికవాడ నుండి అమరావతికి తరలించేందుకు ప్రయత్నం చేయడం నిరుద్యోగ యువతకు మోసం చేసినట్లు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున నిరుద్యోగ యువతను దృష్టిలో పెట్టుకొని తరలించే ప్రయత్నాన్ని కూటమి ప్రభుత్వం మానుకోవాలిని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పిడియస్‌యు కడప అన్నమయ్య జిల్లా నాయకులు గంగాధర్, మహే ష్, చరణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు గ్రహీతలకు సత్కారం

### లాభాపేక్ష లేని సేవలతోనే అవార్డులు వరిస్తాయి
### ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణం లోని స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందంలోని సీసీ రామ్ మోహన్ రెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సాధించగా, జెఎన్‌టియూ అధ్యాపకురాలు డాక్టర్ కల్లూరు శేష మహేశ్వరమ్మ ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారిణిగా అవార్డులు పొందిన ఇరువురికి ఆదివారం స్నేహిత అమృత హస్తం సేవా సమితి నేత్ర సేకరణ కేంద్రం వారి ఆధ్వర్యంలో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం కిరణ్ కుమార్ రెడ్డి,శ్రీదేవి, విజయానందన్ రెడ్డి,హరి కుమార్ రెడ్డి, రామక్రిష్ణ రెడ్డి, శివ గంగాధర్ రెడ్డి, శ్రీ రాజా కళా నిలయం డాన్స్ మాస్టర్ రాజా, సేవాసమితి అధ్యక్షులు రాజుల చేతులమీదుగా దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి, పూలమొక్కలు అందించి అభినందించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ ఎలాంటి స్వలాభం లేకుండా, నిస్వార్ధంతో ఫలితం ఆశించకుండా సేవలు చేసుకుంటూ పోతే సమాజం లో గౌరవం తో పాటు అవార్డులు వరిస్తాయని, స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందంలోని ఇరువురికి ఉత్తమ అవార్డులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు బందరు రాజు తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ ఆరోగ్యం అందించడమే మా ప్రధాన లక్ష్యం

### ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ,ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: జమ్మలమడుగు పట్ట ణం ముద్దనూరు రోడ్డులో ఉన్న దేవగుడి శంకర్ రెడ్డి, సుబ్బిరామిరెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిరాన్ని జమ్మలమడుగు శాసనసభ్యులు దాదానారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మెగా ఉచిత శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు అన్ని రకాల డాక్టర్లు అందుబాటులో ఉంటారని తెలి పారు. ప్రజలకు మేలు చేయాలనే ఏకైక లక్ష్యంతో ముందుకు సాగుతున్నా మని తెలిపారు. ఈ వందరోజుల పాలనలో నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెట్టించిన సంగతి మీ అందరికీ బాగా తెలుసు. అభివృద్ధి ఒకటే కాకుండా ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యమనే ఉద్దేశంతోనే ఇలాంటి మెడి కల్ క్యాంపులు నిర్వహించడం వలన పేద మధ్య తరగతి ప్రజలకు ఎంత గానో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ మెగా ఉచిత క్యాంపులో క్యాన్సర్, గుండె, బిపి, షుగర్, కీళ్లు, మరియు ఎముకలు, కిడ్నీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, వ్యాధులతో బాధపడుతున్న మరియు ప్లాస్టిక్ సర్జరీ అవసరం ఉన్నవారికి అనుభవం ఉన్న వైదేహి సూపర్ సొసైటీ హాస్పిటల్ బెంగళూరు వైద్యులతో శిబిరం నిర్వహిస్తున్నామని ఈ శిబిరం ముద్దనూరు రోడ్ లోని క్లబ్ ఆవరణలో నిర్వహిస్తున్నామని ప్రజలు ఈ సు వర్ణ అవకాశాన్ని ఉపయోగించుకొనీ. రోగి సమస్యను బట్టి డాక్టర్ల నిర్ణయం ప్రకారం ఉచితంగా ఆపరేషన్ కూడా చేస్తారని ఇప్పుడు ఉదయం వచ్చిన ప్రజలందరికీ భోజన సదుపాయం కూడా కల్పించడం జరిగిందని తెలియ జేశారు. తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆరోగ్య విషయంలో ఎల్లపటికి ముందుంటుందని తెలియజేశారు.

# క్లబ్బులపై పోలీసుల మెరుపు దాడి



కడప క్రైమ్ మేజర్ న్యూస్ : కడప నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లో పరిధిలో ఉన్న క్లబ్బుల పై కడప ఇన్చార్జి డిఎస్పి ఎస్ రమాకాంత్ ఆధ్వర్యంలో ఆదివారం దాడులు నిర్వహించారు. కడప తాలూకా పరిధిలోని ఓ క్లబ్బుపై దాడి చేయగా నిబంధనలకు విరుద్ధంగా పేకాట ఆడుతున్నారని వారిలో 17 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.3495 నగదును స్వాధీనం చేసుకున్నారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు క్లబ్బుల పై దాడి చేయగా ఓ క్లబ్‌లో 17 మందిని అదుపులోకి తీసుకొని రూ. 9540 స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కడప డిఎస్పి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇన్చార్జి డిఎస్పి రమాకాంత్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా క్లబ్బుల్లో పేకాట నిర్వహిస్తే వారిపై దాడులు చేస్తామన్నారు చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో వన్టౌన్ సిఐ రామకృష్ణ, కడప తాలూకా సిఐ వెంకటేశ్వర్లు, కడప రిమ్స్ పిఎస్‌సిఐ సీతారామరెడ్డి పాల్గొన్నారు.

## రబీ సీజన్‌కు రాయితీపై శనగ విత్తనాలు

### ముద్దనూరు మండలానికి 1079 క్వింటాళ్లు

ముద్దనూరు, మేజర్‌న్యూస్: ప్రస్తుతం రబీ సీజన్ ప్రారంభమవుతున్న దృష్ట్యా, రైతులకు సకాలంలో విత్తనాలను అందించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం రాయితీపై, ముద్దనూరు మండలానికి 1079 క్వింటాళ్ల శనగ విత్తనాలను కేటాయించిందని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ శనగ విత్తనాలు క్వింటాలు పూర్తి ధర 9400 రూపాయలు కాగా, 25%రాయితీ ప్రకారం 2350 రూపాయలు రాయితీ పోను రైతు వాటా 7050 రూపాయలు చెల్లించాలని తెలిపారు.ఒకొక్క రైతుకు కనిష్టంగా 20 కిలోలు మొదలుకొని గరిష్టంగా200 కిలోలు వరకు రాయితీ తో అందిస్తామని తెలిపారు. 0.50 సెంట్లు లోపల పొలం ఉంటే 20 కిలోలులేదా ఒక ప్యాకెట్, ఎకరం పొలం ఉంటే 40 కిలోలు లేదా 2ప్యాకెట్లు, గరిష్ఠంగా 5 ఎకరాల పొలము వరకు 200 కిలోలు లేదా 10 ప్యాకెట్లు వరకు, 25 శాతం రాయితీ తో శనగలు రైతులకు అందిస్తామని ఏవో వివరించారు.శనగ పంట సాగు చేసే రైతులకు మాత్రమే ఈ విత్తనాలు అందిస్తామని తెలిపారు.రైతులు రాయితీ శనగ విత్తనాలు తీసుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఖరీఫ్ లో ప్రత్తి,బత్తాయి, నిమ్మ,అరటి,వంటి దీర్ఘకాలిక పంటలు సాగు చేసి పంట నమోదు అయిన విస్తీర్ణంనకు శనగలు ఇవ్వడం కుదరదని తెలిపారు. విత్తనాలు తీసుకున్న ప్రతి రైతు తప్పనిసరిగా రబీలో పంట సాగు చేసి, పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు.దుర్వినియోగం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి రైతుకు నాణ్యమైన విత్తనాలు సకాలంలో అందిచడమే తమ లక్ష్యం అన్నారు.విత్తనాలు కావలసిన రైతులు రైతు సేవా కేంద్రాల్లో ఆర్.యస్.కె.సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.విత్తనం వేసే ముందు ప్రతి రైతు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేయాలని వివరించారు.

# ఇరు వర్గాల మధ్య ఘర్షణ



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : యర్రగుంట్ల మండల పరిధిలో గల హనుమ గుత్తి గ్రామంలో శనివారం అర్ధరాత్రి టిడిపి, వైసీపీ కార్యకర్తల మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో వెంకట రాముడు అనే వ్యక్తికి తలకు తీవ్ర గాయాలు కాగా ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పాత కక్షల వల్లే ఈ ఘర్షణ చోటు చేసుకున్నట్టు స్థానికులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఫారెస్ట్ ప్రభుత్వ బీడు భూములను గిరిజనులకు పంచాలి

## వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు డిమాండ్




చిట్వేలి, మేజర్ న్యూస్  ఆటవిక చట్టం ప్రకారం ఫారెస్ట్ ప్రభుత్వం బీడు భూములను గిరిజనులకు పంచాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ సొసైటీ కార్మిక సంఘం బికేఎంయు చిట్వేలి మండలంలో తిప్పన ప్రసాద్ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరిగినది, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పండు గోలమణి, సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య హాజరైనారు, ఈ సందర్భంగా పండు గోలమణి మాట్లాడుతూ, చిట్వేల్ మండలంలో సాగుకు అనుకూలమైన అడవి ఫారెస్ట్ వీడు భూములు వేల ఎకరాలు నిరుపయోగంగా ఉన్నాయని, వేలాది మంది గిరిజనులు ఒక సెంటు భూమి లేక రైతుల దగ్గర వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూ దుర్భర జీవితం గడుపుతున్నారని వారందరికీ అటవీ హక్కుల చట్టం ప్రకారం అడవి ఫారెస్ట్ బీడు భూములను ప్రతి కుటుంబానికి మూడు ఎకరాలు పంచి గిరిజన కుటుంబాలను ఆదుకోవాలని ఆయన అన్నారు, వచ్చే నెల రెండవ తేదీ నుండి భూ కబ్జాదారులు ఆక్రమించుకున్న ప్రభుత్వ బంజర భూముల్లో ఎర్ర జెండాలు నాటి ప్రభుత్వ బంజర భూములను స్వాధీనం పరుచుకొని భూ పోరాటాల ద్వారా పేదలకు పంచుతామని, నిరుపేదలందరూ భూ పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం,జయరామయ్య, ప్రసాద్, సిపిఐ నియోజవర్గ కార్యవర్గ సభ్యులు ఆదినారాయణ డిహెచ్‌పిఎస్ నియోజవర్గ నాయకులుశివయ్య సిపిఐ చిట్వేల్ మండల సహాయ కార్యదర్శి రెడ్డయ్య, కార్యవర్గ సభ్యులు సభ్యులు నవీన్ పాల్గొన్నారు, అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం( బి కే యం యు) చిట్వేలి మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.

# ఎస్సీ వర్గీకరణపై ధర్మ యుద్ధమే



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్  ఎస్సీ వర్గీకరణ పై ధర్మ యుద్ధమే చేస్తామని మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శనం తెలియ జేశారు. ఆదివారం రాయచోటి పట్టణంలో మాలలబీ ధర్మ యుద్ధం సభ మాల మహా నాడు జిల్లా అధ్యక్షులు చింతపర్తి శివయ్య అధ్యక్షతన జరిగింది. ఉదయం  జూనియర్ కాలేజి గ్రౌండు నుండి ర్యాలీగా వచ్చి ఎన్.జి.ఓ హెరీంలో  వరకు  ర్యాలీగా మాలవ ఐక్యత వర్ధిల్లాలి , ఎస్సీ వర్గీకరణ వద్దు, అంటూ సభ వద్దకు  చేరుకున్నారు ఈ సందర్భంగా  సుదర్శనం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పై 2004 లో గౌరవ సుప్రీం కోర్టు 5మంది జడ్జిలతో సుదీర్ఘ వాదోపవాదాలతో ఎ.పి గవర్నమెంటు వర్సెస్ ఇ.వి.చెన్నయ్య కేసు పై తీర్పు ఇస్తూ వర్గీకరణ అంశం రాజ్యాంగ పరమైనదనీ, వర్గీకరణ చేయడానికి రాష్ట్రాలకు ఎలాంటి అధికారం లేదని తీర్పు చెప్పారని తెలిపారు. మోడి అధికారంతో రాజ్యాంగ వ్యతిరేక తీర్పుకు మూలకారకుడైనాడు. రాజ్యాంగం అమలుకు ప్రతిగా మోడి తన మనువాద రాజ్యాంగ అమలుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. దీన్ని మేము వ్యతిరేకిస్తున్నాము. దీనికి ప్రతిగా మాలలు ధర్మ యుద్ధాన్ని ప్రకటిస్తున్నాము. ఈ కార్యక్రమంలో లిజాతీయ అధ్యక్షులు గడ్డం నాగముని జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమాల సుదర్శనం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ స్వర్ణ వెంకయ్యలి  రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగం సంజీవ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధరణి , రాయలసీమ కన్వీనర్ యమల చంద్రయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.టి.డి హరి, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చింతపర్తి శివయ్య ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ స్వామి, ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా మనోహర్, జిల్లా అధికార ప్రతినిధి మల్లెల మోహన్, మదనపల్లి డివిజన్ కన్వీనర్ లక్ష్మీపతి, రాయలసీమ విద్యార్థి విభాగం అధ్యక్షులు మలతోటి నరేష్ , మహిళా అధ్యక్షురాలు అన్నమయ్య జిల్లా దేవి, ఎస్సీ సెల్ శాంతయ్య, బహుజన టీచర్ అధ్యక్షులు రవి శంకర్, అడ్వకేట్ రవి, అన్ని మండలాల అధ్యక్షులు కార్యదర్శులు పెద్దవేత్తన పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ ఆదిపరాశక్తి ఆలయ పునఃనిర్మాణ వేడుకలు

## ఆలయ ధర్మకర్త,ప్రధాన అర్చకులు రోచన్ స్వామి

మదనపల్లె,మేజర్ న్యూస్: మదనపల్లి పట్టణం,బెంగుళూరు రోడ్డు అశోక్ లైలాండ్ షోరూమ్ ప్రక్కన శ్రీశ్రీశ్రీ ఆదిపరాశక్తి దేవాలయ పునఃనిర్మాణం మరియు కుంభాభిషేకం,శ్రీ పోతురాజు విగ్రహ,శ్రీచక్రం ప్రతిష్ఠ వేడుకలు భక్తిశ్రద్ధల నడుమ ప్రారంభమైనట్లు ఆలయ ధర్మకర్త,ప్రధాన అర్చకులు రొచన్ స్వామి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో భాగంగా 6వ (ఆదివారం) 7వ తేది సోమవారం వరకు ఆధ్యాత్మిక పండుగ వాతావరణంలో ఈ వేడుకలు కొనసాగనున్నాయన్నారు.శ్రీశ్రీశ్రీ ఆదిపరాశక్తి అమ్మవారికి కుంభాభిషేకం,శ్రీచక్రం,పోతురాజు విగ్రహ ప్రతిష్ట మేళాతాళాలతో అతి వైభవంగా జరుగుతుందని భక్తాదులందరూ,పురప్రజలు విచ్చేసి తీర్థ ప్రసాదములు స్వీకరించి,అమ్మవారి కృపాకటాక్షానికి పాత్రులు కావడంతోపాటు తమవంతుగా ఆలయం అభివృద్ధికి ధన,వస్తు,రూపేణ సహాయం చేయాలని కోరుతున్నారు.అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఆలయం వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కాగా ఆదివారం ఆల యంలో ఉదయ కళశస్థాపన,మంత్ర అభిషేకం, గణపతి, నవగ్రహ, మృత్యుంజయ చండీహెూమం, దీక్షా హెూమం, పోతురాజుల విగ్రహ ప్రతిష్ఠ, సోమవారం ఉదయం నుండి అమ్మవారి గ్రామోత్సవము, మంత్ర ప్రతిష్టాపన, కళశస్థాపన, పూర్ణాహుతి, గోదర్శనం, జ్వాలాదర్శనం, మహా మంగళ హారతి,తీర్థ ప్రసాద వినియోగం కొనసాగనున్నాయి.ఆలయంలో జరిగే వేడుకలకు ప్రత్యేక ఆహ్వానితులుగా ఎమ్మెల్యే యం.షాజహాన్ బాషా,తెలుగు



యువత తంబళ్ళపల్లి నియోజకవర్గం అధ్యక్షుడు పి.శ్రీనాథ్ రెడ్డి,కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి హాజరువుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ప్రతి శుక్రవారం,ఆదివారం కాశీనాయన తాత స్వర్గీయ భాస్కర్ యం.యం.సి ధర్మపత్ని విజయలక్ష్మీచే అన్నదాన కార్యక్రమం జరుపబడుతొంది. అనంతరం శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా అమ్మవారి ఆలయంలో జరుగుతున్న కార్యక్రమాల్లో పెద్దఎత్తున భక్తులు,ప్రజలు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

# బాలిక మృతిపై అసత్య ప్రచారాలు మానుకోండి

## రాష్ట్ర మైనార్టీ, న్యాయశాఖ మంత్రి ఫరూక్ హితవు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : చిత్తూరు జిల్లా పుంగ నూరులో గత నెల 29న అదృశ్య మైన బాలిక మృతి చెందడం బాదాకరమని రాష్ట్ర మైనార్టీ మంత్రి ఫరూక్ అన్నారు. ఆదివా రం పుంగనూరుకు వెళ్లి బాలిక తల్లిదండ్రులను ఓదార్చి తప్పక న్యాయం చేస్తామన్న మంత్రి హామీ ఇచ్చారు. అక్కడ నుండీ మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెంట ఆయన స్వగృహానికి విచ్చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి ఫరూక్ మాట్లా డుతూ ఏరోజూ మైనార్టీల పట్ల చిత్తశుద్ధి చూపని జగన్మోహన్ రెడ్డి అధికార మదం దిగడంతో మతిభ్రమిం చి మాట్లాడుతున్నారని ఏద్దేవా చేశారు. బాలిక అత్యాచారానికి గురి అవ్వలేదని పోస్టుమార్టం రిపోర్టు,తల్లితండ్రులు చెబుతున్నా సాక్షి మీడియా అసత్య కథనాల తో అందర్నీ పక్కదారి పట్టిస్తోందని, దాన్ని వైకాపా రాజకీయం చేస్తోందని మండి పడ్డారు.వైకాపా నాయకులు ఇప్పటికైనా శవరాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. బాలిక మృతి సంఘటనలో దోషులెంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. కేసు తుది దశకు చేరుకుందని త్వరలోనే నిందితులను అరెస్ట్ చేసిన కఠినచర్యలు తీసుకుంటామన్నారు. సమా వేశంలో ఎమ్మెల్యే షాజహాన్ బాష, ఎమ్మెల్యే తనయుడు జునైద్ అక్బరీ, సీనియర్ నాయకులు రామకృష్ణ ఆచారి, కౌన్సిలర్లు కరీముల్లా,మార్పురి నాగార్జునబాబు నవీన్‌చౌదరి, బాబా, తమ్మిశెట్టి రామకృష్ణ, మహమ్మద్ ఖాన్ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి చర్యలు

## - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా



మదనపల్లె,మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించడానికి చర్య లు చేపడుతున్నామని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు. ఆదివారం కోళ్ల బైలు పంచాయతీ, బాబు కాలనీ, జామతోట ప్రాంతాల్లో ప్రజల సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కరిం చడానికి అధికారులు అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. పట్టణ పరిసర ప్రాంతాలైన కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలన్నారు. కాలనీలలో ఆక్రమణలను పూర్తిగా అరికడతామని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రాటకొండ శ్రీని వాసులు నాయుడు, యర్రబల్లి వెంకటరమణారెడ్డి, బొమ్మిశెట్టి పురుషోత్తం, వేమయ్య, మోహన్ రెడ్డి, రెడ్డి రాయల్స్  పాల్గొన్నారు.

# మైనార్టీ శాఖ మంత్రికి ఘనస్వాగతం



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : చిత్తూరు జిల్లా, పుంగనూరు పట్టణంలో హత్య కు గురైన అస్పియా కుటుంబ సభ్యులను పరామ ర్శించడానికి ఆదివారం హెూం మంత్రి వంగలపూడి అనిత, రవాణా శాఖ మంత్రి రాం ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ, న్యాయశాఖ మంత్రి ఫరూక్ హాజరయ్యారు. అనంతరం తిరుగు ప్రయాణంలో మంత్రి ఫరూక్ మదనపపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే షాజహాన్ బాషా నివాసానికి విచ్చేశారు. ఈ నేపథ్యంలో టిడిపి సీని యర్ నాయకులు పచ్చిపాల రామకృష్ణ ఆచారి మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు.అనంతరం మంత్రి, ఎమ్మెల్యేలను శాలువాలతో ఘనం గా సన్మానించారు. ఇందులో భాగంగా రామకృష్ణ ఆచారిని మంత్రికి ఎమ్మెల్యే జహా ప్రత్యేకంగా పరిచయం చేసి, పార్టీకి చేసిన సేవలను వివరిం చారు.ఈ సందర్భంగా రామకృష్ణ ఆచారి మాట్లాడుతూ మంత్రి ఫరూక్ తెలుగు దేశం పార్టీలో పేరుప్రఖ్యాతులు గడించారని, మైనార్టీ న్యాయశాఖ మంత్రిగా ఆయన విధులు సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. సీఎం చంద్ర బాబు, మంత్రి ఫరూక్,ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో మైనార్టీలకు మేలు జరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరమా... శాపమా...?

(మొదటి పేజీ తరువాయి)

అనేకమంది ఊహించని ధనవంతు లైతే, మరి కొంతమంది కటకటాల పాల య్యారు. మొత్తానికి ఏపీఎం డిసిలో జరుగుతున్న మైనింగ్ కాస్త రాజకీయాలకు అడ్డగా మారింది.

**స్కూలు, హాస్పిటల్ లోనూ ఇదే తంతు**

మంగంపేట ఏపీఎండిసికి అనుబంధంగా ఉన్న ఏపీ ఎండిసి పాఠశాల భోజన కాంట్రాక్ట్ లోను భారీగా డబ్బు దోచి పెట్టా రనే ఆరోపణలు ఉన్నాయి. మామూలుగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి ఒక్కో వ్యక్తికి ప్రభుత్వం 15 రూపాయల ఖర్చు చేస్తుంటే, ఏపీ ఎం డి సి పాఠశాలలో మాత్రం చిన్నపిల్లల నుండి ఒక్కో విద్యార్థికి 70 రూపాయలు ఖర్చు చేస్తుం డడం, అది కూడా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి, బయట ప్రాంతాలలో భోజనాన్ని తయారు చేయడం, ఈ విషయంలో ఎటువంటి పర్యవేక్షణ లేకపోవ డం, గత ప్రభుత్వంలో ప్రధాన పాత్ర పోషించిన ఒక వ్యక్తి ఈ తథానంతటిని తన చేతిలో పెట్టుకొని నడపడంతో ఎంత దోచుకున్న బయటకు వచ్చిన దాఖలాలు లేవు. ఏపీ ఎంబీసీకి సంబంధించి ఆసుపత్రి విషయంలోనూ వైద్యం తక్కువ బిల్లులు ఎక్కువ అనే పరిస్థితి తయారయింది. మొత్తానికి ఏపీఎండిసి పేరు చెప్పుకొని కొంతమంది నాయకులతోపాటు, కాంట్రాక్టర్లు కూడా బాగానే వెనకేసుకున్నారు. ఏపీ ఎండీసీకి సంబంధించిన అనేక నిధులు స్థానిక నియో జకవర్గం కంటే ఇతర నియోజకవర్గాలకు భారీగా ఖర్చు చేశారంటే ఇక్కడి ప్రజలపై నాయకులకు ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతుంది. ఇప్పటికైనా స్థానికంగా ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, రైల్వే కోడూరు ప్రాంత అభివృద్ధికి ఏపీఎండిసి భారీగా నిధులు కేటాయించి అభివృద్ధి పరచాలని పలువురు కోరుతున్నారు.



బద్వేలులో దసరా బ్రహ్మోత్సవాలలో భాగంగా తోట ఉత్సవం



పోరుమామిళ్లలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో కామాక్షి దేవి అలంకరణ



కమలాపురంలో శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో దర్శనమిస్తున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి



జమ్మలమడుగులో లలిత సుందరీ దేవి అలంకారం



ముద్దనూరులో గాయిత్రీ దేవి అలంకారంలో అమ్మవారు



బద్వేల్ అమ్మవారి శాలలో శ్రీ పార్వతి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన వాసవి మాత



పులివెందులలో అన్నపూర్ణ దేవి అలంకారంలో శ్రీ అంకాలమ్మ దేవత



వల్లూరులో ప్రత్యేక అలంకారంలో పార్వతి దేవి



రైల్వే కోడూరులో వనవిహారి అలంకారంతో అమ్మవారి దర్శనం

## సమస్యల నిలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణం





చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం జిల్లాలోని ప్రముఖ పాఠశాలకు గుర్తింపు పొందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాదాపు 1400 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు అక్కడ విద్యార్థులకు సౌకర్యాలు కల్పనలో ప్రభుత్వం పూర్తిగా వైపల్యం చెందిందని చెప్పవచ్చు ఎటు చూసినా సమస్యలే కనబడతాయి వంటశాల పరిస్థితి చూస్తే నిజంగా ఇక్కడ వర్షాకాలము వంట చేసే పరిస్థితి ఉంటుందా, వర్షం వచ్చిన ప్పుడు వంట చేయడం తమకు చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉందని నిర్వాహకు లుతమ ఆవేదనను తెలియజేశారు విద్యార్థులు తగినంత విధంగా మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పనలో కూడా పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ విఫలమైందనే చెప్పవచ్చు పాఠశాలకు మెయిన్ గేటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అక్కడ పూర్తిగా గుంతల తవ్వి వదిలేయడంతో విద్యార్థులు తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు పాఠశాల విద్యార్థులు వందల మంది ఉండడం ఏ టైం లో ఎవరు వస్తున్నారు అర్థం కాని పరిస్థితి వస్తుందని అక్కడ గేటును ఏర్పాటు చేసి విద్యార్థులకు సౌకర్యం కల్పించవలసిందిగా వారు కోరారు గుంతలు తీసి వదల వదిలేయడంతో ఇబ్బందికర మైన పరిస్థితి ఉంటుందని తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థులు భోజ నానికి సరైన సౌకర్యాలు లేదని డైనింగ్ హాల్ కూడా లేకపోవడంతో అనేక రకాల సౌకర్యాల కల్పన కల్పించడం లో మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు పూర్తిగా విఫలమయ్యారని చెప్పవచ్చు ఇప్పటికైనా పాఠశాలకు గేటును ఏర్పాటు చేసి వంట శాలను పూర్తిగా మరమ్మత్తులు చేసి విద్యార్థులకు సరైన విధంగా సౌకర్యాలు కల్పిస్తారని తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు

## మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్ర మానవవనరుల, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ని ఆయన స్వగృహం నందు ఆదివారం రాష్ట్ర తెదేపా కార్యనిర్వహక కార్యదర్శి ఎస్.ఎం.పర్వీన్ తాజ్, నూర్ అహ్మద్, అంజినేయ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా ఆయన స్టేషనరీ బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా వర్తమాన రాజకీయాల్లో నారా లోకేష్ ఓ సంచలనమని, అందరిని ఆప్యాయంగా పలకరించే మనస్తత్వం కలిగిన నాయకుడని కితాబునిచ్చారు. మానవవనరుల, ఐటీ శాఖ మంత్రిగా ఆయన సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఇటీవల తనను స్టేట్ సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ డైరెక్టరుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియ జేశామన్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ పలు సూచనలు, సలహాలు ఇచ్చారని తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి సారించాలని తెలియజేశారన్నారు.

# విశాఖ ఉక్కు కర్మగారం నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు తీవ్ర అన్యాయం

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వైఎస్ఆర్ కడప జిల్లా సమితి



మైదుకూరు, మేజర్‌న్యూస్ : 2024న మైదుకూరు పట్టణం ప్రొద్దుటూరు రోడ్డు నందుగల వివిఎస్ఎం డైరీ నందు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోతిరెడ్డి భాస్కర్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేస్తే విలువైన భూములను ఇచ్చిన ఇంతవరకు నష్టపరిహారం విషయంలో గాని, ఉద్యోగాల కల్పనలో గాని న్యాయం జరగని రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, నాడు ఎన్నో పోరాటాలతో, ప్రజా ప్రతినిధుల రాజీనామాలతో, ఉమ్మడి రాష్ట్రంలో 32 మంది ప్రాణ త్యాగం చేయగా సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారం, విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు అనే నినాదంతో తెలుగుజాతి యా వత్తు ఆనాడు కేంద్ర ప్రభుత్వ మెడలను వంచి సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మగారాన్ని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఇండియా ప్రభుత్వం 2014 సంవత్సరం నుండే ప్రైవేటీకరణ చేయాలని ప్రయత్నాలను చేస్తూ వస్తా ఉన్నదన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం ఉద్యోగులు, కార్మికులు, కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, వామపక్ష పార్టీలు అలుపెరగని పోరాటాలు చేస్తున్నాయన్నారు. ఆ పోరాటాలకు తలవంచి ప్రైవేటీకరణకు వెనకడుగు వేస్తా వస్తూ ఉన్నదని, 2019 –2024 మధ్యకాలంలో రెండవసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం చర్యలను వేగవంతం చేసిందని, ప్రైవేటీకరణ చర్యలకు వ్యతిరేకంగా ఉద్యోగులు, కార్మికులు, కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, వామపక్ష పార్టీలు పోరాటాలను ఉధృతం చేయడంతో పాటు నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎంతో కొంత కృషి చేశారని, నేడు నరేంద్ర మోడీ నాయకత్వంలో నడుస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దయ దక్షిణ్యాలతో ఈ కేంద్ర ప్రభుత్వం మనుగడ సాగిస్తా ఉన్నదని కావున ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ప్రైవేటీకరణ చర్యలను వెంటనే ఆపివేయించవలెనని అలా చేయని పక్షంలో తెలుగు జాతి వారిని క్షమించదని, నాడు ప్రస్తుత ఉపముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ తమ పార్టీకి చెందిన వారిని ఒక్కరినే ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని, ఎం.పి.లుగా ఒక్కరినికూడా ఎన్నుకోకుండా చాలా పెద్ద తప్పు తెలుగు ప్రజలు చేశారని చాలా సందర్భా లలో పవన్‌కళ్యాణ్ మాట్లాడారని, జగన్మోహన్ రెడ్డి కేసులకు భయపడి నరేంద్ర మోడీకి లొంగిపోయాడని అనేక పర్యా యాలు ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం జరిగిందన్నారు. ఎన్నికలకు ముందు బిజెపి పార్టీకి – తెలుగుదేశం పార్టీకి పొత్తును కుదుర్చడంలో తాను చాలా కీలక పాత్ర వహించానని చెప్పు కొన్న పవన్ కళ్యాణ్ ప్రస్తుతం పొత్తులు పెట్టుకొని అధికారంలోకి వచ్చి న చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా, ఉపముఖ్య మంత్రిగా పాలన కొనసాగిస్తా ఉన్నారన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రైవేటీకరణ చర్యలకు అడ్డుకట్ట వెయ్యవలెనని అలా చేయని పక్షంలో తెలుగుజాతి వారిని క్షమించదని, చిన్న చిన్న నష్టాలను సాకుగా చూపి ప్రైవేటీకరణ ప్రయత్నాలు చేస్తా ఉన్నారని ఆ ప్రయత్నాలు చాలా పీక్ స్టేజికి చేరుకున్నాయని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తమ దయ దక్షిణ్యాలతో నడుస్తున్న ఈ కేంద్ర ప్రభుత్వ మెడలను వంచి ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే ఆపి వేయించి, నష్టాలకు ప్రధాన కారణం సొంత ముడి ఇనుప ఖనిజం గనులు లేక పోవడమే ప్రధాన కారణమని కావున ముఖ్యమంత్రి, ఉపముఖ్య మంత్రి కర్మాగారానికి సొంత ముడి ఇనుప ఖనిజం గనులను కూడా సాధించి పెట్టాలని అలా చేయని పక్షంలో తెలుగుజాతి హీనులుగా మిగిలిపోతారని వారు మాట్లాడారు.

# మాలల హక్కులను హరిస్తున్న పాలకులు

### అన్యాయం చేయాలని చూస్తే సహించం - మాజీ పార్లమెంటు సభ్యులు హర్షకుమార్



కడప సిటి, మేజర్‌న్యూస్: ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని, పాలకులు చట్టాలను ఉల్లంఘిం చడం దుర్మార్గమని అమలాపురం మాజీ పార్లమెంటు సభ్యులు హర్షకుమార్ తీవ్రంగా మండిపడ్డారు ఆదివారం కడపలోని వైఎస్సార్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాజకీయ స్వప్ర యోజనాల కోసం మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టి ఎస్సీ వర్గీకరణ అంశాన్ని తెరపైకి తెచ్చి దళితుల్లో అనైక్యతను సృష్టించేందుకు కుట్ర పూరితంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు సుప్రీంకోర్టు వర్గీకరణ పై మాలలకు అన్యాయం చేసేవిధంగా తీర్పు ఇవ్వడం డా. బిఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానానికి పూర్తి వ్యతిరేకమన్నారు , దళితులు ఐక్యంగా పోరాడి తమ హక్కులు సాధించుకోవాలని అంబేద్కర్ చెప్పారే తప్ప విడిపోవాలని రాజ్యాంగంలో ఎక్కడా చెప్పలేదన్నారు ఆర్టికల్ 341 ప్రకారం వర్గీకరణ సాధ్యం కాదని చెప్పారు రాజ్యాంగాన్ని కూడా సుప్రీంకోర్టు ఉల్లంఘించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గతంలో ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించిన ప్రతిపక్ష పార్టీలు నేడు ప్రేక్షక పాత్ర వహిస్తున్నాయని చెప్పారు. రాజ్యాంగ ఉల్లంఘనకు ప్రధాని నరేంద్ర మోడీ భాధ్యత వహించాలన్నారు వర్గీకరణ విషయం పార్ల మెంటు, సుప్రీంకోర్టు తేల్చుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు అసలు పార్లమెంటు గొప్పదా, సుప్రీంకోర్టు గొప్పదా అని హర్షకుమార్ ప్రశ్నించారు ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తే మాలలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ యువనేత రాహుల్ గాంధీతో పాటు లౌకిక ప్రజాస్వామ్యాన్ని కోరుకునే వివిధ రాజకీయ పార్టీలు, కమ్యూనిస్టులు తమ వైఖరిని తెలిపి మాలలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం, నరేంద్ర మోడీ దిగి రాకపోతే చలో పార్లమెంటుకు పిలుపునిచ్చి మాలల సత్తా ఏమిటో చూపి స్తామని హెచ్చరించారు. అవసరమైతే హక్కుల కోసం పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

## జమ్మలమడుగులో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తల సమావేశం

జమ్మలమడుగు రూరల్, మేజర్ న్యూస్: జమ్మలమడుగు నియోజకవర్గం నందు అక్టోబర్ 7 కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నియోజకవర్గ సమన్వయకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుందని జమ్మలమడుగు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పాముల బ్రహ్మానందరెడ్డి పత్రికా ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి పాల్గొంటారని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి అతిధిగా కార్యక్రమంలో పాల్గొంటారని జమ్మలమడుగు నియోజకవర్గంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు కార్యక్రమంలో విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## విజయ హెూమ్స్ నందు సీసీ కెమెరాలు ఏర్పాటు




పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణ పరిధిలోని కడప రోడ్డు నందుగల విజయ హెూమ్స్ నందు సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తూ వాటిని పరిశీలించడం జరిగిందని పులివెందుల అర్బన్ ఎస్ఐ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విజయ హెూమ్స్ నందు దొంగతనాలను అరికట్టేందుకు సిసి కెమెరాలు అమర్చిన వాటిని పరిశీలించడం జరుగుతుందని, ఏది ఏమైనప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా వేరే ప్రాంతం ఊర్లకు వెళ్ళేటప్పుడు పోలీసులకు సమాచారాన్ని అందిస్తే వాటిపై పోలీసులు నిఘా ఉంచడం జరుగుతుందని, ప్రజలు పోలీసులకు సహకరించాలని అర్బన్ ఎస్ఐ సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో విజయ హెూమ్స్ ఇంటి యజమానులు వేలూరు శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేమన తత్వాన్ని వడిసి పట్టిన ఆచార్య శివారెడ్డి

### ఉపకులపతి ఆచార్య కే.కృష్ణారెడ్డి



కడప వైవీయూ, మేజర్‌న్యూస్: వేమనతత్వాన్నిపరిశీలించి,పరిశోధించి వేమనను శూన్యవాదిగా చెప్పిన మొట్టమొదటి వ్యక్తి ఆచార్య జి శివారెడ్డి అని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కే.కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం కడపలో వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో యోగివేమన విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విశ్రాంత ఆచార్యులు జి శివారెడ్డి రచించిన వేమన పద్యాలు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కృష్ణారెడ్డి మాట్లాడు తూశివారెడ్డి వేమన పద్యాల్లో ఉన్న ఎరుక,బయలు అనే పదాల గురించి బాగా విశ్లేషించి వేమన ఏ మతానికి చెందిన వాడు కాదని అతని తత్వం నాగార్జునని శూన్యవాదానికి దగ్గరగా ఉందని నూతన కోణంలో చెప్పడం విశేషమన్నారు. వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ శివారెడ్డి తన రచనలో కుల వ్యవస్థను వేమన పూర్తిగా వ్యతిరేకించారని, జన్మతా అందరూ శూద్రులేనని, సంస్కారం ద్వారా మాత్రమే బ్రాహ్మణులుగా మారుతారని చెప్పడం ఆయన పరిశీలనా దృష్టికి నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి, కోశాధికారి డాక్టర్ కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి భూమిరెడ్డి స్వరూపారాణి, సభ్యులు డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి,' కవి 'మామిళ్ళ లోకనాథం, హిందూ ధర్మం సమాజ ప్రార్థనా దేవాలయ సంస్థ వైస్ చైర్మన్ కాల్వ సోము కళానాథరెడ్డి పాల్గొన్నారు.సంస్థ సభ్యులు ఆచార్య జి శివారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఆయన వైయస్సార్ జిల్లా రచయితల సంఘం వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## పేకాటరాయుల అరెస్ట్ : ఎస్ ఐ ప్రతాప్ రెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్: మండలములోని గంగవరం గ్రామ సచివాలయం ప్రక్కన పేకాట ఆడుతున్న 09 మందిని అరెస్ట్ చేశామని ఎస్ఐ ప్రతాపరెడ్డి తెలిపారు ఆదివారం అని చెప్పిన సమాచారం మేరకు గంగవరం సచివాలయం సమీపంలో పేకాట ఆడుతున్న సమాచారంతో అక్కడికి వెళ్లి అరెస్ట్ చేశామని తెలిపారు, వారి వద్ద నుండి 3,860/- రూపాయలు డబ్బులను స్వాధీన పరుచుకుని వారి మీద కేసు నమోదు చేశామన్నారు మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు చేపట్టిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# కొత్త సిఎన్జీ బజాజ్ బైక్ ప్రారంభం




వేంపల్లె, మేజర్‌న్యూస్: టూవీలర్ అగ్రగామి సంస్థ బజాజ్ కొత్త సిఎన్జీ బైక్ ను ఆదివారం కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ప్రారంభించారు. అనంతరం బైక్ ను స్టార్ట్ చేసి, సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రపంచంలోనే మొదటి సారిగా కంప్రెస్డ్ నెచురల్ గ్యాస్ తో పాటు పెట్రోల్ సౌకర్యం కూడిన ఫ్రీడం 125సీసీ బజాజ్ బైక్ ను వినియోగదారుల ముందుకు తీసుకువచ్చినట్లు అయాన్ బజాజ్ టూవీలర్ షోరూం యజమాని డాక్టర్ షేక్ ఇబ్రహీం వెల్లడించారు. కేవలం 2కేజీల నెచురల్ గ్యాస్ ద్వారా 204 కిలోమీటర్లు, అలాగే 2లీటర్ల పెట్రోలు ద్వారా 130 కిలోమీటర్ల మేర ప్రయాణించవచ్చని తెలిపారు. ఈ బైక్ ను గ్యాస్ తోనే కాకుండా పెట్రోల్ తో కూడా ప్రయాణం చేయవచ్చని చెప్పారు. సరికొత్త మోడలింగ్, కొత్త ఫ్యూచర్ లతో వాహన ప్రియుల ముందుకు వచ్చిందని, ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని షోరూం యజమాని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, బాషా, రాజా, మాజీ కోఆప్షన్ బాబాఫకృద్దీన్, నాయకులు కమతం రాజా, అబ్దుల్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర కమ్యూనికేషన్ మినిస్టర్‌ను కలిసిన గ్రామీణ తపాలా ఉద్యోగులు



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: కేంద్ర కమ్యూనికేషన్ మినిస్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను గ్రామీణ తపాల ఉద్యోగులు గురువారం ఆయన నివాసంలో కలిసి గ్రామీణ తపాల ఉద్యోగుల నుండి పోస్ట్మాన్‌గా ఢిల్లి ప్రమోషన్లు ఫలితాలు రావడంలో కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం కేంద్ర కమ్యూనికేషన్ మినిస్టర్ ఫెమస్ అని చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ తపాల ఉద్యోగుల నుండి ప్రమోషన్లు సాధించినటువంటి ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఢిల్లీలో గ్రామీణ తపాల ఉద్యోగులకు ఎటువంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని తగిన న్యాయం చేస్తామని తెలియజేశారు. కేంద్ర తపాలా శాఖ నుండి గ్రామీణ తపాలా ఉద్యోగులకు రావాల్సినటువంటి సదుపాయాలు, సౌకర్యాలను వెంటనే అందజేపిస్తామని తెలిపారు.

# తపాలా ఉద్యోగుల అభ్యున్నతికి కృషి చేస్తా

### ఎఫ్ఎన్‌పిఓ జాతీయ సెక్రెటరీ వాసిరెడ్డి శివాజీ



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: తపాలా ఉద్యోగుల అభ్యున్నతికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తపాల యూనియన్ ఎఫ్ఎన్‌పిఓ యూనియన్ జాతీయ సెక్రెటరీ వాసిరెడ్డి శివాజీ పత్రికా ముఖంగా తెలియ జేశారు. కార్యక్రమంలో గ్రామీణ తపాలా ఉద్యోగులకు ఢిల్లీ సర్కిల్ నందు పోస్ట్ మాన్ గా ప్రమోషన్ ఫలితాలు రావడంలో కృషి చేసినటువంటి జాతీయ సెక్రెటరీ వాసిరెడ్డి శివాజీకి ఎఫ్ఎంపి ఓ పోస్ట్ మాన్ సర్కిల్ సెక్రెటరీ లక్ష్మీనారాయణ ధన్యవాదాలు తెలియజేసి సత్కరించారు. అనంతరం జాతీయ సెక్రెటరీ వాసిరెడ్డి శివాజీ మాట్లాడుతూ తపాలా ఉద్యోగుల సమస్యలు, వారికి రావలసినటువంటి సదుపాయాలు, సౌకర్యాల విషయంలో ఎప్పటికీ యూనియన్ పోరాడుతుందని తెలియజేశారు.

# పోరుమామిళ్ల చెరువు తూములకు మరమ్మతులు చేయాలి : సిపిఐ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ పోరుమామిళ్ల పెద్ద చెరువుకు ఏర్పడిన లీకేజీని అరికట్టి, శిథిలావస్థకు చేరుతున్న తూములకు మరమ్మత్తులు చేసి సకాలంలో రైతు లకు సాగునీటిని అందించి ఆదుకోవాలని సీపీఐ ఏరియా సహాయ కార్య దర్శి పిడుగు మస్తాన్,సీపీఐ మండ ల కార్యదర్శి రవికుమార్, కార్యవర్గ సభ్యులు కేశవ, సఫా, చెన్నయ్య లు డిమాండ్ చేశారు. .ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బృందం పోరుమామిళ్ల మండల సమితి ఆధ్వర్యంలో పెద్ద చెరువు లో పర్యటించారు.ఈసందర్భంగా చెరువు నిర్వాహణ పట్లఅధికారుల నిర్లక్ష్యధోరణిపై వారు మండిపడ్డారు.అనంతరం వారు మాట్లాడుతూ పెద్ద చెరువుకు ఎప్పుడు నీళ్లు వచ్చిన రైతులకు తూముల వద్ద పడిగాపులు కాయాలితప్ప సకాలంగా పంట పండించుకున్న రోజులేదన్నారు.తూముల వద్ద రంధ్రాలు పూడ్చడం, కంప చెట్లు ,పిచ్చి మొక్కలు తొలగించి షట్టర్లు పైకి కిందికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. వెంటనే పనులు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే చర్యలు చేపట్టకపోతే పోరుమామిళ్ల మండల సమితి ప్రత్యక్ష ఆందోళనలు, ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# గ్రామాభివృద్ధి కొరకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం

### కడప పార్లమెంటు కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులి వెందుల నియోజకవర్గం వేముల మండలం గొంది పల్లి పంచాయితీలోని రంగోరిపల్లె గ్రామ అభివృద్ధి కొరకు తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంటు కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి రామాలయ నిర్మాణానికి 10,000 రూపాయలు కమిటీ సభ్యులకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూగతంలో కూడా బొజ్జ మైసూర రెడ్డి తన గ్రామానికి ఎంతో సహాయ సహకారాలు అందించారని, అంతేకాకుండా ఊరిలో ఏ శుభకార్యం జరిగిన, మన గ్రామ ప్రజలకు మంచి చెడ్డలు తన వంతు సహాయంగా ముందు ఉంటారని, రాబోయే రోజుల్లో గ్రామానికి కావలసిన అభివృద్ధి పనులను ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, నియో జకవర్గ ఇన్చార్జి బీటెక్ రవితో చర్చించి పనులను వేల సహకారంతో కూడా పనులను చేపట్టే విధంగా సహకారం అందిస్తారని ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ మైసూర రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్తులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల పట్టణంలోని డాక్టర్ షనాయ్ కుమార్తె నిశ్చితార్థ వేడుకలు ఆదివారం చెరుకూరి గ్రాండ్‌లో జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి దంపతులు మరియు నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, గుబ్బ చంద్రశేఖర్ లు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

# ఔట్ సోర్సింగ్ వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలి

### - ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జె.రామచంద్రయ్య




మదనపల్లె,మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్, కార్పొరేషన్లలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వర్కర్లను రెగ్యులరైజ్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,కరోనా సమయంలో తీసుకున్న డైలీ వేజెస్ వర్కర్లను ఆప్కాస్‌లో చేర్చాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జె.రామచంద్రయ్య డిమాండ్ చేశారు. మదనపల్లి మున్సిపల్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మస్తాన్ అధ్యక్షతన జరిగింది.సమావేశ అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ ఏన్నో ఏళ్ల తరబడి మున్సిపల్,కార్పొరేషన్లలో పనిచేస్తున్న శాని టేషన్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ వర్కర్లను రెగ్యులరైజ్ చేయకుండా శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని తెలిపారు.అనంతరం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు గత ప్రభుత్వ పాలనలో వెంకప్పకోట దగ్గర ఇంటి స్థలాలు చూపించారని,అదే స్థలాల్లో ప్రస్తుత ప్రభుత్వం సొంత ఇళ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకుడు మస్తాన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, దేవా, నాగరాజు,మబారక్,పృథ్వి రాజ్,ఇంద్రాణి, వాసు,ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం**

అధ్యక్షుడు సురేష్‌కుమార్, ఉపాధ్యక్షుడు పృథ్వీరాజ్,ప్రధాన కార్యదర్శి నాగరాజు, సహయ కార్యదర్శి ముబారక్,కోశాధికారి ఇంద్రాణి 25 మందిని కమిటీ నెంబర్లను ఎన్నుకున్నారు.

# పుల్లారెడ్డి పల్లె ఎస్సీ కాలనీలో అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

### పట్టించుకోని పంచాయతీ అధికారులు



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలోని పుల్లారెడ్డి పల్లె గ్రామ ఎస్సీ కాలనీలో అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ ఉండడంతో కాలనిలోని వీదులన్ని బురదమయం అయినా పట్టించుకోని పంచాయతీ అధికారులు కలసపాడుకు అతి దగ్గరలో ఉన్న పుల్లారెడ్డి పల్లె ఎస్సీ కాలనీ వాసుల సమస్యలను పట్టించుకోకుండా ఉన్నారని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. పుల్లారెడ్డి పల్లె గ్రామంలో 200 కుటుంబాలు పైగా ఉండగా ఈ కుటుంబాలకు డ్రైనేజీ సిసి రోడ్లు వీధి దీపాలు ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని గతంలో ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీ గా అభివృద్ధి పథకాలను తెప్పించాల్సి ఉండగా ఇంతవరకు ఈ గ్రామాన్ని నామమాత్రంగా మాత్రమే చూస్తున్నారని దళితులు వాపోతున్నారు. కానీ ప్రజల అవసరాలు తీర్చేందుకు సంబంధించిన అధికారులు ఏ మాత్రం పట్టించువడంలేదని అవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని యస్సీ కాలని ప్రజల పట్ల నిర్లక్ష్యం చేయకుండా అభివృద్ధి పనులు చేపట్టి ఆదుకోవాలని వారు కోరారు.